

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 242 • పేజీలు : 8 • శనివారం 25 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## కాంగ్రెస్ అధికారంలోకి రావడం కల మాత్రమే

- దేశాభివృద్ధికి పాటుపడే వారికి ఓటేయండి
- మేము ఎప్పుడూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు..
- లోక్‌సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుంది..
- కాంగ్రెస్‌కు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస
- సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే
- కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని
- రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది..



ఏడోదశ ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పిలుపు

**సిమ్లా,మే 24 :** దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అభివృద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు మిగతా 7లో

## నేడు ఆరో దశ ఎన్నికలు



- 6 రాష్ట్రాలు,2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్
- 58 నియోజకవర్గాలకు ఎన్నికలకు సర్వం సిద్ధం
- లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్

**న్యూఢిల్లీ,మే 24 :** దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు మిగతా 7లో



## ఆఫీసర్ల ఎంపిక సరికాదు

- కోడ్ ముగిసిన తరువాతే చేపడితే మంచిది
- ఐఏఎస్‌కు రాష్ట్ర కేడర్ ఆఫీసర్ల ఎంపిక కార్యక్రమాన్ని మోడల్ కోడ్ ఉన్నప్పుడు చేయడం సముచితం కాదు
- ఈ అంశాన్ని పునః పరిశీలించాలని బాబు వినతి
- యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీకి బాబు లేఖ

7 లో

## అమెరికా ఆస్తులను జప్తు చేయండి

- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు
- పుతిన్ కీలక ఉత్తర్వులు జారీ



**న్యూఢిల్లీ,మే 24 :** రష్యా సైనికులు ఉక్రెయిన్‌లో నగరాల మీదుగా ముందుకు సాగుతున్నారు. దీంతో పాశ్చాత్య దేశాలు ప్రత్యక్ష యుద్ధానికి దిగకుండా రష్యాను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా రష్యాపై పలు ఆంక్షలు విధించి పశ్చిమ దేశాల మిగతా 7లో

## రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఎన్నికలు

- అలోచించి ఓటు వేయాలని ఢిల్లీ ప్రజలకు సోనియా పిలుపు



**న్యూఢిల్లీ,మే 24 :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 58 సీట్లకు ఆరో విడత పోలింగ్ శనివారం జరగనుంది. ఆరు రాష్ట్రాలతోపాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఢిల్లీ ఓటర్లు ఈసారి ఎటువైపు మొగ్గు చూపుతారోనన్నది ఆసక్తి రాజకీయ మిగతా 7లో

## అమిత్‌షాకు లైన్ క్లీయర్ చేస్తున్న మోదీ

- అందుకోసం బిజెపిలో సీనియర్లకు మొండిచేయి
- ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,మే 24 :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని ఆప్ కన్వీనర్ మిగతా 7లో

## కౌటింగ్‌కు అంతా సిద్ధం కావాలి..

- ఓట్ల లెక్కింపు పక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి
- కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి
- ఘర్షణల నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దు
- బీజేపీ శ్రేణులకు రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు



**విజయవాడ,మే 24 (ఆంధ్రపత్రిక):** జూన్ 4న జరిగే కౌంటింగ్‌కు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం వెబక్స్ వీడియో మాధ్యమం ద్వారా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. ఎన్నికలనంతరం కూటమికి అవకాశం మిగతా 7లో

## వైసిపి అధికారంలోకి రావడం ఖాయం



- 9న విశాఖలో జగన్ ప్రమాణస్వీకారం
- పేదవారికి సంక్షేమం అందకూడదనేది చంద్రబాబు నైజం
- ఏపీలో విద్యా వ్యవస్థను బలోపేతం చేశాం..
- మంత్రి బొత్స ధీమా

**విజయనగరం, మే 24 (ఆంధ్రపత్రిక):** వైసీపీ అధికారంలోకి వస్తుందని పూర్తి విశ్వాసంతో ఉన్నామని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అలాగే తాము మిగతా 7లో

## ఎపిలో కౌంటింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ..?



- పెరిగిన పోస్టల్ బ్యాలెట్లతో జనం తీర్పుపై చర్చ
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో అధికార వైసీపీలో కలవరం
- ఇప్పటికే కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశించిన ఈసి
- గతంలో కంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా నమోదు

**అమరావతి,మే 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న క్రమంలో కౌంటింగ్‌పై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇసి ఇప్పటికే కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశించింది. తరవాతనే మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం ధ్వంసం చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. పలు చోట్ల వైసీపీ నేతలు మిగతా 7లో

## జగన్ మీకు సిగ్గుందా..?

- నీకు ఆడబిడ్డల ఉసురు తగులుతుంది..
- మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు
- ఫేక్ ప్రేమలు ఒలకబోసే ముఖ్యమంత్రి
- సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు



**అమరావతి,మే 24 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ మిగతా 7లో

## పిన్నెల్లిని అనర్హుడిగా ప్రకటించాలి



- కౌంటింగ్‌కు సీఈసీ ప్రత్యేక చర్యలు చేపట్టాలి..
- సమస్యాత్మక ప్రాంతాల్లో సరైన బందోబస్తు ఏర్పాటు చేయలేదు..
- తెదేపా సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్

**అమరావతి,మే 24 (ఆంధ్రపత్రిక):** పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయని మిగతా 7లో

## ఎపికి రేమాల్ తుఫాన్ హెచ్చరిక..?



- బంగ్లా దిశగా రేమాల్ తుఫాన్
- తుఫానుకు 'రేమాల్'గా నామకరణం
- ఎపిలో అక్కడక్కడా భారీగా వర్షాలకు ఛాన్స్
- తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండదు

**అమరావతి,మే 24 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద్ వెల్లడించారు. రాగల 24 గంటల్లో తుఫా నుగా అనంతరం తీవ్ర తుఫానుగా మారే అవకాశముందని హెచ్చరించారు. తుఫానుకు మిగతా 7లో

## భక్త జన సంద్రంగా తిరుమల..!

- తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..క్యూలైన్లో నిలబడ్డ భక్తులు
- మూడు కిలోమీటర్ల మేర బారులు తీరిన భక్తులు..
- ప్రతి శుక్ర, శని,ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు
- భక్తులతో కిటకిటలాడుతున్న తిరుమల గిరులు..





**తిరుమల,మే 24 (ఆంధ్రపత్రిక):** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడు తున్నాయి. కంపార్టుమెంట్లు అన్నీ భక్తులతో నిండిపోయి,మూడు కిలోమీటర్ల వరకు భక్తులు మిగతా 7లో



## బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

- టిడిపి రాష్ట్ర బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించాలి
- అచ్చెన్నాయుడు మంత్రి అయితే..పార్టీకి లోకేశే బెటర్
- అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాగా పని చేశారు..
- పార్టీ కోసమే లోకేష్‌ను అధ్యక్షుడిగా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్

7 లో

# ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు కీలక ఘట్టం

**- ఈ దశను విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయసహకారాలు అందించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, మే 24 (ఆంధ్రపత్రిక) :** రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సహకారంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సరైన సహకారమందించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు. సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. జూన్ 4న ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈవీఎంలో నమోదైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించే విధానంలో వివిధ దశలను క్షుణ్ణంగా వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించి అర్హతలు, కౌంటింగ్ హాల్‌లో ప్రవర్తనా నియమావళి, గోప్యతా నిర్వహణ, కౌంటింగ్ హాలు లే అవుట్ తదితరాలతోపాటు వివిధ ఫారాల సమాచారాన్ని వివరించారు. అభ్యర్థులు 18 ఏళ్లు, ఆపై ఉన్నవారిని కౌంటింగ్ ఏజెంట్‌గా నియమించుకోవాలన్నారు. అభ్యర్థి కౌంటింగ్ టేబుళ్ల సంఖ్య ఆధారంగా ఏజెంట్లను నియమించుకోవచ్చన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. అందువల్ల ఏడు గంటలకల్లా కౌంటింగ్ ఏజెంట్లు హాజరై ఉండాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్లు చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని.. ఒకవేళ ఎవరైనా తీసుకొస్తే వాటిని భద్రపరచడం కోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ నియామకపత్రాన్ని, గుర్తింపు కార్డును రిటర్నింగ్ అధికారికి చూపించిన తర్వాత కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్‌లో కచ్చితమైన క్రమశిక్షణ పాటిస్తూ రిటర్నింగ్ అధికారికి సహకరించాలన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పటిష్ట భద్రత మధ్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని.. ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అనేది ఓ కీలక ఘట్టమని.. ఈ దశను విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. సమావేశంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# నాణ్యతపై అవగాహన






**విజయవాడ, మే 24 (ఆంధ్రపత్రిక) :**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహించబడిన నాణ్యతపై అవగాహన కార్య క్రమం బ్యూరో ఆఫ్ ఇండి యన్ స్టాండర్డ్స్ విజయవాడ రాష్ట్ర కార్యాలయం లో నిర్వహించబడింది. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, వస్తువుల ప్రామాణీకరణ, మార్కింగ్ మరియు నాణ్యత ధృవీకరణ మార్క్) కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం చట్టం 2016 ప్రకారం స్థాపించబడిన భారతదేశ జాతీయ ప్రామాణిక సంస్థ. , నిర్వహణ వ్యవస్థ ధృవీకరణ తో కూడిన విషయాల కోసం.సురక్షితమైన నమ్మకమైన నాణ్యమైన వస్తువులను అందించే అనేక మార్గాల్లో జాతీయ ఆర్థిక వ్యవస్థకు పటిష్ట పరిచేందుకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందని డి వివేక్ వర్ధన్ రెడ్డి, సైంటిస్ట్ సిడిప్యూటీ డైరెక్టర్, బిఐఎస్, వివరించారు.అవగాహన కార్యక్రమంలో ప్రజల్లో కి వెళ్ళవలసిన ముఖ్యంశాలు వివరించారు వాటిలోవినియోగదారులకు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడంబీ ఎగుమతులు మరియు దిగుమతుల ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించడంబీ హాల్‌మార్కింగ్, స్టాండర్డైజేషన్, సర్టిఫికేషన్ మరియు టెస్టింగ్ ద్వారా రకాలు మొదలైన వాటి విస్తరణపై నియంత్రణ.ఈ విషయాన్ని వివరించేందుకుపరిశ్రమ ప్రయోజనాల కోసం "మనక్ మంథన్" పేరుతో కొత్త చర్చా-కార్యక్రమాలను నిర్వహిస్తోంది, ం పారిశ్రామిక మరియు వాణిజ్య సంస్థలు, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అసోసియేషన్‌లు, లు లేదా అటువంటి ఉత్పత్తులను ఉపయోగించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, నియంత్రణ సంస్థలు, లాబొరేటరీలు, పౌర సమాజ సమూహాలు మరియు విద్యాసంస్థలు లలో ముఖ్యులుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వివరించారు ఈ కార్యక్రమం ప్రతినెల ప్రతి జిల్లాలో నిర్వహించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో 1. శ్రీ డి వివేక్ వర్ధన్ రెడ్డి, సైంటిస్ట్ సి - డిప్యూటీ డైరెక్టర్, బిఐఎస్, విజయవాడ.2. మెంబర్ సెక్రటరీ: శ్రీ ఉధమ్ సింగ్, సైంటిస్ట్ సి -డిప్యూటీ డైరెక్టర్, 3. విజయవాడ బి ఐ ఎస్ రాష్ట్ర కార్యాలయ అధికారులు3. భవన్ నారాయణ 4. కృష్ణవీర్ 5. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఉపన్యాసకులు కావాలనుకుంటున్నారా ?

**రెండు రోజుల పాటు ఉచిత వక్త శిక్షణా తరగతులు**



**గుంటూరు, మే 24 (ఆంధ్రపత్రిక) :** మంచి ఉపన్యాసకులు కావాలనుకునే వారి కోసం "మే నెల 30,31తేదీలలో రెండు రోజుల పాటు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామంలోని అబ్బూరి కోటేశ్వరరావు గారి ధ్యాన మందిరంలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో హాజరు అయ్యే వారికి ఉచిత వసతి మరియు బోజన ఏర్పాటు మరియు మెటీరియల్ తో పరిపూర్ణ శిక్షణ మరియు సర్టిఫికేట్ ఇవ్వబడున న్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో హాజరు కావాలని కోరుకునే వారు మే 29 వ తేదీ సాయంత్రం కల్లా వేదిక వద్దకు మూడు రోజుల కు సరిపడా బట్టలు ఏర్పాటు తో ఉండవలెనన్నారు ఈ శిక్షణా కార్యక్రమం లో మంచి ఉపన్యాసకులు కావటమే కాక వ్యక్తిత్వ వికాస బోధనలు కూడా ప్రముఖ సైకాలజిస్ట్ లచే శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులలో హాజరు కావాలని కోరుకునే వారు వెంటనే మీ పేరు నమోదు చేసుకొన వలెనని వారు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కింది వారి వద్ద శిక్షణకు రావాలనుకునే వారు తక్షణమే తమ పేర్లను నమోదు చేయించుకోవాల్సింది గా డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు కోరారు మరిన్ని వివరాలకు సేతు రామేశ్వర రెడ్డి (94915 09440),. ఏం. ధనరాజ్(9491710716),జి రవి కుమార్ (9000809409), వి. చైతన్య లక్ష్మి (9985158466) లను సంప్రదించవచ్చని డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు(9030644440) తెలిపారు.

# కాంస్య పతకం కైవసం




**విజయవాడ, మే 24 (ఆంధ్రపత్రిక) :** Pan India Master National Games Federation వారీ ఫస్ట్ ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్ గేమ్స్ 22,23 తారికులో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈత పోటీలలో బహుమతులు సాధించిన మహిళా స్విమ్మర్లకు ఎగ్జిక్యూటివ్ క్లబ్ యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో 35 టు 39 వయసు కేటగిరీలో చిగులూరి గౌతమి,5 బంగారు 1వెండి 1కాంస్యం పతకాలు సాధించింది,200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో బంగారు పతకం,100 మీటర్ల బటర్ఫ్లైలో బంగారు పతకం, 200 మీటర్ల ఇండివిద్యువల్ మిడ్లేలో బంగారు పతకం, 200 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో రజత పతకం,400 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే లో బంగారు పతకం 200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలేలో కాంస్య పతకం సాధించారు. 40-45 వయసు కేటగిరీలో ఆర్. న్ రామలక్ష్మి 200 బ్యాక్ స్ట్రోక్ లో బంగారు పతకం,100 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,200 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్లో కాంస్య పతకం,200 మీటర్ల ఇండివిద్యువల్ మిడ్లే లో రజత పతకం,200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో కాంస్య పతకం సాధించారు.45-49 కేటగిరీలో సిహెచ్ రజిని వంద మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,50 మీటర్ల బటర్ఫ్లై లో బంగారు పతకం,50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం,200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లేలో రజత పతకం సాధించారు. ఈ. మాధవి లత 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో రజత పతకం,100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం,100 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం 50 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే లో కాంస్య పతకం సాధించారు. 52-54 వయసు కేటగిరీలో పి.వనజ కుమారి 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో రజత పతకం,100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో రజత పతకం,100 మీటర్ల బ్యాక్ స్టాక్ లో రజత పతక%శీ%,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో కాంస్య పథకం సాధించారు.52-54 వయసు కేటగిరీలో పి. జ్ఞానేందర్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం 200 మీటర్ల బటర్ఫ్లై లో రజత పతకం, 400 మీటర్ల ఫ్రీ స్టైల్ లో కాంస్య పతకం,50 మీటర్ల బటర్ఫ్లై లో కాంస్య పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లె రిలే లో రజత పతకం సాధించారు . 45-49 వయసు కేటగిరీలో ఎగ్జిక్యూటివ్ క్లబ్ కోచ్ మండల రాధిక 200 మీటర్ల రిలే లో బంగారు పతకం,200 మీటర్ల మిక్స్ మిడ్లే రిలే లో రజత పతకం సాధించారు.పతకాలు సాధించిన స్విమ్మర్లకు ఎగ్జిక్యూటివ్ యాజమాన్యం లలిత ప్రసాద్ గారు, మేనేజర్ శ్రీహరి గారు అభినందనలు తెలిపారు ఇలాంటి పథకాలు ఎన్నో సాధించాలని అన్నారు.

# ఆడియో అవసరాలకు వన్ స్టాప్ షాప్‌గా ఫ్లిప్కార్ట్ ఆడియో

**విశాఖపట్నం, మే 24 (ఆంధ్రపత్రిక) :** ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆడియో ప్రపంచంలో అవసరాలకు తగినట్లుగా సరైన పరికరాన్ని ఎంపిక చేసుకోవడానికి ఫ్లిప్కార్ట్ అన్ని విధాల దోహద పడుతుంది అని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ప్రీమియం సౌండ్ని కోరుకునే సంగీత ప్రేమికులైనా, గేమర్ అయినా లేదా నమ్మదగిన రోజువారీ ఇయరబడ్ల కోసం వెతుకుతున్న వారైనా కావాల్సినది ఫ్లిప్కార్ట్ ద్వారా అందిస్తామన్నారు.సాటి లేని విలువ మరియు నమ్మశక్యం కాని డీలతో టాప్ బ్రాండ్ల నుండి ఆడియో ఉత్పత్తుల యొక్క విస్తృత ఎంపిక ఇక్కడ ఉందన్నారు. ఇందులో నో-కాస్ట్ ఈఎంఐ అవకాశాలు ప్రత్యేకమైన ఆఫర్లు ఉన్నాయన్నారు. ఫ్లిప్కార్ట్లో అత్యుత్తమ ఏఎన్సీ ఎంపికలు చేసుకోవచ్చన్నారు. రియల్ మి ఎయిర్ 5, వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2, సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ వంటివి వున్నాయన్నారు. వీటిలో శక్తివంతమైన నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీ ఉండటం వల్ల అద్భుతమైన ఎంపికలుగా నిలుస్తాయన్నారు. వద్దనుకునే శబ్దాలను నిశబ్దం చేయడానికి నాయిస్ క్యాన్సిలేషన్ను అందుబాటులో ఉందన్నారు. రియల్ మి ఎయిర్ 5 ప్యాక్ లో 50 డీ బీ, దాని తర్వాత సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ 42 డీబీ, వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2 2518 వద్ద ఉన్నాయన్నారు.. రియల్ ఎయిర్ 5 38 గంటలు, సిఎంఎఫ్ జై నథింగ్ బడ్స్ 35.5 గంటలు వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2.36 గంటల బ్యాటరీ జీవితం తో అదనంగా, రియల్మీ ఎయిర్ 5 లో లీనమయ్యే ఆడియో కోసం డాల్బీ అట్మోసు కూడా కలిగి ఉందని చెప్పారు.

## ఐదు ట్రిలియన్ల యుఎస్ డాలర్లను అధిగమించిన ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్

**విజయవాడ, మే 24 (ఆంధ్రపత్రిక) :** ఎన్ఎస్ఈలో భారతీయ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఐదు ట్రిలియన్ యుఎస్ డాలర్లను అధిగమించింది. అదే రోజున, నిఫ్టీ 50ఇండెక్స్ ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 22,993.60ని తాకింది. నిఫ్టీ 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 21,505.25ని తాకింది. ఈక్విటీ మార్కెట్‌లో ఈ వృద్ధి కేవలం పెద్ద, క్యాపిటలైజ్డ్ స్టాక్‌లకు మాత్రమే పరిమితం కాదని సూచిస్తుంది. భారతీయ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ యొక్క ప్రయాణం రెండు ట్రిలియన్ యుఎస్ డాలర్ల నుండి మూడు ట్రిలియన్ యుఎస్ డాలర్ల వరకు సుమారు 46 నెలలు పట్టగా, మూడు ట్రిలియన్ నుండి నాలుగు ట్రిలియన్ యుఎస్ డాలర్లను చేరేందుకు 30 నెలలు పట్టింది. తాజా ఒక ట్రిలియన్ యుఎస్ డాలర్లను చేరుకోవడానికి అదనంగా ఆరు నెలలు మాత్రమే పట్టింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం టాప్-5 కంపెనీలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ నిలిచాయి.

# ఆరోగ్యశ్రీ నిలుపుదలపై ఈసీ చొరవ తీసుకోవాలి

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, పుప్పాల ప్రసాద్..**



**మచిలీపట్నం 24 మే (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, పుప్పాల ప్రసాద్ శుక్రవారం మచిలీపట్నంలో ఆయన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు.రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలుపుదల ప్రకటనపై ఎలక్షన్ కమిషన్ తక్షణం చొరవ తీసుకుని, పేదల ప్రాణాలను కాపాడాలని, టిడిపి లీగల్ సెల్ తరఫున కోరుతున్నాము అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం తెలపడం బాధాకరమన్నారు. దాదాపు 1500 కోట్లు బకాయిలు ఉండిపోవడంతో వారు సేవలు నిలుపుదల చేస్తామంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతో ముఖ్యమని దాన్ని కొనసాగించడం ఎంతో అవసరమన్నారు. ఎన్నికల ఫలితాలకు ఇంకా పది రోజులు పైగా సమయం ఉండడంతో ఇటువంటి తరుణంలో నెట్వర్క్ ఆస్పత్రులు మానవతా దృక్పథంతో ఆలోచించి సేవలు కొనసాగించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన నిర్ణయాలు తీసుకొనగలరని పేర్కొన్నారు.ప్రజల అవసరాల రీత్యా ఆరోగ్యశ్రీ సేవలను యధాతథంగా కొనసాగించేలా ఎలక్షన్ కమిషన్ పూర్తి చొరవ చూపకపోతే ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది అన్నారుఆరోగ్యశ్రీ సేవలకు అంతరాయం అంటూ వస్తున్న వార్తలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే చొరవ తీసుకొని ప్రజలకు అండగా నిలబడాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నడకుదుటి గౌరమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు



**కోడూరు మే 24 (ఆంధ్రపత్రిక) :** అవనిగడ్డ విద్యుత్ శాఖ ఏడిఏ నడకుదుటి సుబ్రహ్మణ్యం మాతృమూర్తి నడకుదుటి గౌరమ్మ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. సంఘటన తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు, అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, కృష్ణ గుంటూరు జిల్లాల రైతు విభాగం విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు లు గౌరమ్మ భౌతికయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కుమారుడు సుబ్రహ్మణ్యాన్ని ఓదార్చారు.వీరి వెంట స్థానిక నాయకులు జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్, బండే నాగరాజు, కాగిత సువర్ణ రాజు, యార్లగడ్డ మార్కు తదితరులు ఉన్నారు.

# విద్యని వ్యాపార దృష్టితో చూడకూడదు

**శ్రీ చంద్రశేఖర విశ్వ మహా విద్యాలయం (దీమ్డ్ యూనివర్సిటీ)**

**కాంచీపురం, మే 24 (ఆంధ్రపత్రిక) :** జూన్ 2 వ తేదీన విజయవాడలో బందరు రోడ్‌లో గల లబ్బిపేట వేంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు యూనివర్సిటీ వారి స్పాట్ అడ్మిషన్లు జరుగును. కావున ఈ సమాచారం మీ తోటి విద్యార్థిని విద్యార్థులకు పంపించండి. ఎందువలన అంటే కంచి యూనివర్సిటీలో డోనేషన్లు లేవు మేనేజ్మెంట్ కోటా సీట్లు లేవు మెరిట్ స్టూడెంట్స్‌కి స్కాలర్షిప్‌లు కలవు చక్కని హాస్టల్ వసతి. అంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అతి తక్కువ ఫీజులు.ముఖ్యంగా పిల్లలు ఎటువంటి దురలవాట్లకు లోను కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ/శిక్షణ. అన్ని ఇంజనీరింగ్ కాలేజెస్/యూనివర్సిటీ ల లాగానే అన్ని కోర్సులు అందుబాటులో.. ముఖ్యంగా ఈ యూనివర్సిటీ గురించి ఎక్కడా వ్యాపార ప్రకటనలు ఉండవు. ఇది స్వామీజీ వారి ఆజ్ఞ. విద్యని వ్యాపార దృష్టితో చూడకూడదు అని వారి భావన.విద్యార్థులకు ఉన్నత ప్రమాణ విద్య అందించి వారి సామర్థ్యాలను అనుసరించి మంచి ప్లేస్ మెంట్స్ ఇప్పించడమే కంచికామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామీజీ వారి లక్ష్యం.ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఈ యూనివర్సిటీలో అన్ని కులాలవారికి అడ్మిషన్లు ఇవ్వబడును. ఇటువంటి సదావకాశం మీరు పొందడమే కాకుండా మీ తోటి స్టూడెంట్స్ కూడా పొందేలా ఒకరినొకరు సహాయ సహకారాలు అందించుకోండి. ఈ సమాచారం అందరికీ పంపించండి స్పాట్ అడ్మిషన్ కొరకు తెచుకోవలసిన డాక్యుమెంట్లు 20 వ తేదీన తెలియచేయబడును. మరిన్ని వివరాలకు:యామిజాల నరసింహ మూర్తిచీఫ్ కో ఆర్డినేటర్కంచికామకోటి ఘటికస్థానంసెల్ 9912626900.

# పామర్రు మండలంలో గంజాయి ముఠాలపై పోలీసుల దాడులు




**పామర్రు 24 మే (ఆంధ్రపత్రిక) ;** ఓ మైనర్ తో సహా....ఆరుగురు గంజాయి విక్రయదారులను అరెస్ట్ చేసిన పోలీసులు....రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం...గంజాయి ముఠా సభ్యులను కోర్టుకు తరలించాం.. సిఐ సుభాకర్. ముఠా సభ్యులను పట్టుకున్న పామర్రు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి బృందాన్ని అభినందించిన సీఐ.

# అగ్ని బాధిత కుటుంబ సభ్యులకు రెవిన్యూ వారి చేయిత..!



కోడూరు మే 26 (ఆంధ్ర పత్రిక) అవనిగడ్డ నియోజకవర్గంకోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధిత కుటుంబానికి కుటుంబ సభ్యులకు శనివారం కోడూరు మండల తహసిల్దార్ టి శ్రీనివాసరావు, ఆర్ ఐ సుభాషిణి ఆదేశానుసారంగా రామకృష్ణాపురం వీఆర్వో ఏడుకొండలు 100 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశారు.ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని సంబంధిత నివేదికను తహసిల్దార్ వారికి అందించనున్నట్లు వీఆర్వో తెలిపారు.

# జవహర్ రెడ్డిని తక్షణమే తప్పించండి

## -డా.యం.ఉమేష్ రావు , నెమళ్ళూరు బుజ్జి



**శ్రీకాళహస్తి ,మే 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న అరాచక శక్తులకు కావలసినంత మద్దతు సమకూర్చుతూ, రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కిన జవహర్ రెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి నుండి తక్షణమే తప్పించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి సంయుక్తంగా డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, సజావుగా జరిపించాల్సిన గురుతర బాధ్యతను విస్మరించి, కేవలం జగన్మోహన్ రెడ్డికి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్న సియస్ జవహర్ రెడ్డి పనితీరును చూసి దేశం మొత్తం అసహ్యించుకుంటోందని ఉమేష్ ఆరోపించారు.మమ్మల్ని బెదిరిస్తున్నారు పోలింగ్ నాడు సహకరించలేదు, కౌంటింగ్ నాడు మీసంగతి చూస్తామంటూ రిటర్నింగ్ అధికారులను, వాళ్ల కుటుంబ సభ్యులను వైసీపీ నాయకులు, కార్యకర్తలు బూతులు తిడుతూ బెదిరిస్తుంటే సిఈఓ , ఛీఫ్ సెక్రెటరీ ఏం చేస్తున్నారో ? అని ఉమేష్ ప్రశ్నించారు.రాయలసీమ జిల్లాల పరిధిలోని రిటర్నింగ్ ఆఫీసర్లను బెదిరింపులకు గురి చేస్తున్న సంఘటనలపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకొని, వారికి భరోసా కల్పించ లేకపోయిన జవహర్ రెడ్డిని ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగించకూడదు అని ఉమేష్ పేర్కొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన పర్యవేక్షణ అధికారుల ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగితేనే రిటర్నింగ్ అధికారులు నిర్భయంగా విధులు నిర్వహించగలరని నెమళ్ళూరు బుజ్జి పేర్కొన్నారు.తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ధనుంజయ్ రెడ్డి తతంగం అంతా చేయిస్తూ, ఐపిఎస్ అధికారులు రఘురామ్ రెడ్డి, ఆంజనేయులు , సజ్జల కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో కొంతమంది పోలీసులను బెదిరించి, లొంగదీసుకొని వైసిపి అభ్యర్థులకు సహకరించేలా చేస్తున్నారని నెమళ్ళూరు బుజ్జి ఆరోపించారు.ప్రజావేదిక విధ్వంసంతో వైయస్ జగన్ ప్రారంభించిన అరాచక పాలనను, తన సహచర ఎమ్మెల్యేల చేత ఈవీఎంల విధ్వంసంతో పరిసమాప్తి చేయించారని నెమళ్ళూరు బుజ్జి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, టియన్టిటియుసి తొట్టంబేడు మండల అధ్యక్షుడు చింతగింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

## గంగినేపల్లి లో ఎస్.ఐ. ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్. : ఎస్. ఐ. వెంకటేశ్వర్లు.





**చెన్నేకొత్తపల్లి మే 24 (ఆంధ్రపత్రిక):** చట్టాలను అతిక్రమించి, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటివారినైన ఉపేక్షించేది లేదని శ్రీ సత్యసాయి జిల్లా లోగల చెన్నేకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. పి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్.పి. మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు.చెన్నేకొత్తపల్లి మండలంలోని గంగినేపల్లి గ్రామంలో ఎస్.ఐ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తన, సిబ్బంది తో పాటు ఏ.పి.ఎస్.పి బలగాల వారితో కలిసి గంగినేపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ గ్రామం నందు గల ట్రబుల్ మాంగర్స్ గృహాలను, గతంలో మద్యం కేసులలో ఉన్న వారి గృహాలలో తనిఖీ చేసి వారికీ గట్టిగా హెచ్చహరించడం జరిగిది. అలాగే గ్రామం నందు వాహనాల యొక్క రికార్డ్ కూ లను కూడా తనిఖీ చెయ్యడం జరిగింది.. ఈ క్రమం లో గ్రామం నందు 04 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి సంబంధిత రికార్డ్స్ చెక్ చేసినారు., గ్రామం నందు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో ముచ్చటించి రాబోయే రోజులలో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా బ్రతకాలని మరొక విధంగా చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని వారికీ చెప్పడం జరిగింది.

# వైభవంగా ముగిసిన శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

**తిరుమల,మే 24 (ఆంధ్రపత్రిక):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వార్షిక వసంతోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. చివరి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా శుక్రవారపు తోటకు వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం జరిగిన మహాపూర్ణాహుతితో అమ్మవారి వసంతోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో జేఈఓ గౌతమి, ఆలయ డెప్యూటీ ఇఓ గోవింద రాజన్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు గణేష్, సుభాష్ పాల్గొన్నారు.

# యమహా ఎఫ్. జెడ్. ఎస్ వెర్షన్ 4.ఓ వెర్షన్ టూ వీలర్లు ఆవిష్కరణ




**గూడూరు ,మే 24 (ఆంధ్రపత్రిక):**గూడూరు పట్టణంలోని యమహా షోరూం నందు యమహా ఎఫ్ జెడ్ ఎస్ వెర్షన్ 4.ఓ సిరీస్ కలిగిన కొత్త వెర్షన్ టు వీలర్లను ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసు కలిగిన యమహా సుబ్రహ్మణ్యం పట్టుదలతో స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగారని వారు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .షోరూం అధినేత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కొత్త వెర్షన్ బండ్లలో ఉన్నటువంటి ప్రత్యేకతలను వివరించారు. ఫ్రీ హాండ్స్ తో మొబైల్ ని ఆపరేట్ చేయవచ్చని దాని ద్వారా యాక్సిడెంట్ ను నీవారించవచ్చు అన్నారు. టిసిఎస్ వలన యాంటీ స్కిడ్ సిస్టం ఉంటుందని తెలియజేశారు. కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు కూలర్ ను బహుమతిగా అందజేస్తున్నట్టు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ సభ్యులు, షోరూం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

# అనాధ శవానికి అంత్యక్రియలు

## - మానవత్వం చాటుకున్న మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులు.



**గూడూరు ,మే 24 (ఆంధ్రపత్రిక):**గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో రమణయ్య (85 )అనే వృద్ధుడు ఆశ్రయం పొందుతున్నాడు. ఈ క్రమంలో రమణయ్య అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందారు. అతనికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులకు రమణయ్య మృతి చెందిన విషయాన్ని తెలిపారు. దీంతో మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు, జనసైనికులు ఓంకార్, మోహన్, విజయ్, సనత్, వెంకటేష్, సుబ్బయ్యలు వృద్ధాశ్రమంకు చేరుకొని రమణయ్య మృతదేహానికి హిందూ సాంప్రదాయం ప్రకారం గూడూరు సాదుపేట సెంటర్లో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# 27 నుంచి పాలిటెక్నిక్ కౌన్సెలింగ్

**హిందూపురం, మే 24 ( ఆంధ్రపత్రిక ):**2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాలిటెక్నిక్ ప్రవేశాలకు ప్రభుత్వం షెడ్యూల్ ను విడుదల చేసిందని స్థానిక మహిళా పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ హరీష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి జూన్ 3 వరకు ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 24 నుంచి జూన్ 2లోగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 31 నుంచి జూన్ 5వ తేదీ వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

7న సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు. 10వ తేదీలోగా విద్యార్థులు ఆన్లైన్ విధానంలో సెల్ఫ్ జాయి నింగ్ అయి కళాశాలలో రిపోర్టు చేసుకోవాల్సి ఉంటుందని, జూన్ 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలను సంప్రదిం చాలని సూచించారు.

# గ్రామాలలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే ఎంతటివారినైైన వదిలే ప్రశక్తి లేదు

## -నాన్ బైలబుల్ కేసులు నమోదు చేస్తాం- ఇప్పటి వరకు 100 మందికి పైగా బైండోవర్

## చెన్నేకొత్తపల్లి ఎస్.ఐ. పి. వెంకటేశ్వర్లు



**చెన్నేకొత్తపల్లి మే 24 (ఆంధ్రపత్రిక ):** కౌంటింగ్ జరిగే రోజు అలాగే దానికి ముందు గాని తర్వాత గాని గ్రామాలలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే ఎంతటివారినైన వదిలిపెట్టి ప్రశక్తి లేదని అటువంటి వారి పై నాన్ బైలబుల్ కేసులు నమోదు చేసి కటకటాల పాలు చేస్తానని శ్రీ సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. పి. వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారంనాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పై విధంగా అన్నారు. అలాగే మాట్లాడుతూ కౌంటింగ్ జరిగే రోజు అలాగే దానికి ముందు గాని, తర్వాత గాని గ్రామాలలో గొడవలు జరగకూడదు అనే ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్షన్స్ జరిగినప్పటి నుండి ఇప్పటివరకు అన్ని పార్టీలకు చెందిన సుమారు 100 మందికి పై గా బైండ్ఓవర్ చేయించడం జరిగింది అన్నారు. బైండోవర్ల ప్రక్రియ జూన్ 4వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. గ్రామాలలో అల్లర్లు ,గొడవలు సృష్టించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారు ఎంతటి వారైనా సరే వదిలే ప్రసక్తే లేదని అలాంటి వారికి పోలీస్ విధానంలో గట్టిగా బుద్ధి చెబుతాము అని ఇంకా అవసరమైతే వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేయుటకు లేదా జిల్లా బహిష్కరణ చేయించడానికి కూడా వెనకాడబోము అన్నారు. ప్రస్తుతం సెక్షన్ 144 సీఆర్పీసీ అలాగే సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంది అన్నారు. వీటితోపాటు పాటుగా ఎలక్షన్ కోడ్ కూడా ఇంకా అమలులో నే ఉన్నదన్నారు. ప్రజలు గ్రామాలలో అనవసరంగా గుంపులు గుంపులుగా ఉండుటకు వీలు లేదు అన్నారు. చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ యజమానులు తమ యొక్క కస్టమర్లకు లూజుగా పెట్రోలు, డీజిల్ లను క్యాన్లకు పట్టడం వంటివి చేయరాదు అన్నారు. అలా ఏ పెట్రోల్ బంకు వారైనా ఆదేశాలను ఉల్లంగిస్తే అటువంటి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

అనంతపురం అలాగే పుట్టపర్తి జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు జూన్ 6వ తేదీ వరకు చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో ఎవరు కూడా ఎలాంటి టపాసులు అమ్మ రాదు అలాగే వినియోగించరాదు. దీనిని అతిక్రమించిన ఎడల సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అన్నారు.ఈ విషయాలను అర్థం చేసుకొని చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతిభద్రతలు అదుపులో ఉండుటకు అలాగే ఇప్పుడున్న ప్రశాంత వాతావరణము అన్ని పల్లెల్లో కొనసాగుటకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.

# రామప్ప లచ్చప్ప రతోత్సవ వేడుకల్లో పాల్గొన్న గురురాజు దేశయ్





**నందవరం మే 24( ఆంధ్రపత్రిక):**మండల పరిధిలో కనకవీడు పేట గ్రామంలో శ్రీ రామప్ప మరియు శ్రీ లచప్ప జాతర రథోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. రథోత్సవ మహోత్సవానికి టిడిపి నాయకులు, దేశం నెట్వర్క్ అధినేత గురురాజు దేశయ్ పాల్గొన్నారు. పేట సర్పంచి ఉదయ్ గౌడు గురురాజ్ దేశాయ్ ని శాలువ మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు.

రామప్ప లచ్చప్ప రథోత్సవం భక్తుల సమక్షంలో కనుల పండగ సాగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి రథోత్సవాన్ని వీక్షించడానికి భక్తుల తరలివచి రథోత్సవాన్ని వీక్షించరు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# పద కవితా పితామహుడు అన్నమయ్య

## డాక్టర్ రామ సూర్యనారాయణ



**తిరుమల, మే 24( ఆంధ్రపత్రిక):** అచ్చ తెలుగు పదాలతో కీర్తనలు రచించి సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన అన్నమయ్య పద కవితా పితామహుడిగా నిలిచారని తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రామ సూర్య నారాయణ పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శుక్రవారం సాహితీ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ రామ సూర్యనారాయణ "తాళ్లపాక కవులు - పద కవిత్వం" అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య పద కవిత పితామహుని తెలిపారు. అదేవిధంగా అన్నమయ్య సతీమణి తిమ్మక్క సుభద్ర కళ్యాణం, కుమారుడు పెద్ద తిరుమలాచార్యులు ద్విపదలో హరి వంశము, మనువడు చిన్నన్న ఉషా పరిణయం, అన్నమయ్య చరిత్ర వంటి ద్విపద కవితలను సామాన్యులకు అర్థమయ్యే విధంగా, గొప్పవైన సాహిత్య విలువలతో రాశారన్నారు. వంశమంతా కవులైన ఖ్యాతి తాళ్లపాక వంశానికి చెందుతుందన్నారు. బహు భాషా పండితుడైన అన్నమయ్య పదకవిత్వాన్ని భక్తిపథ కవిత్వంగా మార్చారని వివరించారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ మలయ వాసిని ' అన్నమయ్య కీర్తనలు - వస్తు వైవిధ్యం ' అనే అంశంపై ప్రసంగిస్తూ, అన్నమయ్య మధుర భక్తితో వస్త్రాశ్రయ సాహిత్యం, ఆత్మాశ్రయ సాహిత్యం అనే రెండు అంశాలతో తన సంకీర్తనలను రచించినట్లు చెప్పారు. అన్నమయ్య సంకీర్తనలను ఆధ్యాత్మిక విభాగంలో నాలుగు సంపుటాలు, శృంగారం విభాగంలో 22 సంపుటాలుగా విభజించినట్లు చెప్పారు. ఉత్తర భారత దేశంలో 14, 15, 16వ శతాబ్దాలలో సఖి సాంప్రదాయం వచ్చిందని సాక్షాత్తు శ్రీకృష్ణుడు రాధాదేవిని సేవించి నట్లు తెలిపారు. అదేవిధంగా సఖి సాంప్ర దాయాన్ని అన్నమయ్య స్వీకరించి తనను అమ్మవారికి సఖిగా భావించి, శ్రీవారితో మమేకమై శృంగార కీర్తనలను రచించినట్లు వివరించారు. వరంగల్లు కాకతీయ విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కాత్యాయని విద్మహే 'అన్నమయ్య పద కవితలు - లౌకిక విలువలు' అనే అంశంపై మాట్లాడుతూ, లౌకిక జీవితం లేకుండా భక్తి లేదని, సమాజంలో, వ్యక్తిగతంగా వున్న సమస్యల పట్ల ఆందోళన చెందుతున్న సందర్భంలో భక్తులు అవుతారన్నారు. అన్నమయ్య ఆనాటి సామాజిక పరిస్థితుల్లో ఆకలి, కష్టాలు భగవంతుడిని గుర్తు చేస్తాయని తన కీర్తనల ద్వారా తెలిపారన్నారు. అన్నమయ్య తన కీర్తనల ద్వారా ప్రజలు జీవితంలో అక్రమ సంపాదన ఉండకూడ దని, కొద్దిగా ఆయన గౌరవకరమైన సంపాదన ఉండాలని, ఇతరులను నిందించకూడదని, హాని చేయకూడదని, కోపము వంటి దుర్గుణాలను వదులుకోవాలని, అవసరం ఉన్నవా రికి సహాయం చేయాలని తెలిపినట్లు చెప్పారు. భక్తి ఉద్యమంలో శ్రీ పురుషులు సమానమని, సామాజిక అసమా నతలు ఉండవని తన కీర్తనల ద్వారా భక్తి మార్గాన్ని ప్రబోధిం చినట్లు వివరించారు. అంతకు ముందు ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మధుసూదన్ రావు బృందం గాత్ర సంగీత కార్యక్ర మం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు చెన్నై కి చెందిన ప్రియా సిస్టర్స్ బృందం సంగీత సభ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డాక్టర్ విభీషణ శర్మ, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో పుర ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌లో ఘర్షణలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు

## - గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి




**గూడూరు ,మే 24 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యం కౌంటింగ్ జరగనున్న దృష్ట్యా ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేస్తామని డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.గూడూరులోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. త్వరలో కౌంటింగ్ జరగనున్న నేపద్యంలో ఆయన సమావేశంలో పలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డివిజన్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. డివిజన్ లో సమస్యాత్మక ప్రాంతాలను తాము గుర్తించామని ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తయ్యేవరకు మొబైల్ పోలీసులు తిరుగుతుంటారన్నారు. ఎక్కడైనా ఘర్షణలకు పాల్పడితే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.కౌంటింగ్ తరువాత రాజకీయ పార్టీల నాయకులు బాణాసంచా కాల్చడం , ర్యాలీలు చేపట్టడం నిషేదమని పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ రోహిణమ్మ పుట్టిన రోజు వేడుకలు



**గూడూరు ,మే 24 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు పేదల పెన్నిధిగా సేవలందిస్తున్న డాక్టర్ రోహిణమ్మ కి ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరం శాలువా కప్పి పుష్ప గుచ్చాన్ని అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్యం పట్ల ఎంత అంకిత భావంతో ఉంటారో అదే అంకితభావంతో ఇన్నర్ వీల్ క్లబ్ , స్వచ్ఛంద సేవా సంస్థలకు తోడ్పాటు అందించడంలోనూ ముందుంటారని పేర్కొన్నారు. డాక్టర్ రోహిణమ్మ సేవలను మానవతా దృక్పథాన్ని ఎన్నటికీ మరువలే మని కొనియాడారు. . భవిష్యత్ లో మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ నాయకులు పామిశెట్టి శేఖర్ జన్మదిన వేడుకలు



**హిందూపురం, మే 24 ( ఆంధ్రపత్రిక ):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి పామిశెట్టి శేఖర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాటు చేసి కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముద్దిరెడ్డిపల్లి ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా నమ్మాళ్వార్ శాత్తుమొర



**తిరుమల, మే 24( ఆంధ్రపత్రిక):** తిరుపతి కపిల తీర్థం సమీపంలోని ఆళ్వార్ తీర్థములో వేంచేసి ఉన్న నమ్మాళ్వార్ సన్నిధిలో శుక్రవారం నమ్మాళ్వార్ శాత్తుమొర ఘనంగా నిర్వహిం చారు. ఈ ఆలయం 1500 సంవత్సరముల పురాతన మైనది. భగవద్ రామానుజా చార్యులు మొదటిసారి తిరుపతి కి వచ్చిన పుడు మొట్ట మొదట ఈ ఆల యాన్ని సందర్శించి, ఒక సంవత్సరం పాటు ఈ ఆల యంలో వేంచేసినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. అలిపిరి పాదాల మండపం వద్ద రామాయణ కాలక్షేపం, అధ్యయనం చేసేవారని అర్చకులు తెలిపారు.

ఈ ఆలయంలో నమ్మాళ్వార్, తిరుమంగై ఆళ్వార్, భగవద్ రామానుజులు, తిరువరంగత్తు అముదనార్ విగ్రహాలను ప్రతిష్టించి ఉన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, ఇతర అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉత్తేజం

**సమాజ శ్రేయస్సుకాంక్షిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి- గుంటూరు 25 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ సి.ఎస్.సిద్దు**





**గుంటూరు : మే 24( ఆంధ్రపత్రిక ):** విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుండి సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ సమాజం పట్ల బాధ్యత కలిగి దేశం పై గౌరవంతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని గుంటూరు 25 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ సి.ఎస్.సిద్దు పేర్కొన్నారు. గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీలు (కిట్స్ అక్షర్) జరుగుతున్న ఎన్.సి.సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో పాల్గొన్న ఎన్.సి.సి. క్యాడేట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్.సి.సి.లో శిక్షణా పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎన్.సి.సి.లో అందించిన క్రమశిక్షణతో రానున్న రోజుల్లో సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించాలని దేశాన్ని గౌరవిస్తూ సమాజంలోని విభిన్న జాతులు సంస్కృతి సాంప్రదాయాలు గౌరవిస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు శుక్రవారం వివిధ క్రీడా అంశాలలో కోకో, వాలీబాల్, త్రోబాల్, ఫైరింగ్, టెంట్ పిచ్చింగ్, ఎన్.సి.సి. డ్రిల్ కల్చర్ యాక్టివిటీస్, డాన్సింగ్, సింగింగ్ వంటి అది అంశాల్లో పోటీలు నిర్వహించారు. క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి ఉత్తేజాన్ని కలిగిస్తాయనీ, మనో వేగాన్ని నియంత్రించే శక్తి క్రీడలకు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా క్రీడల ద్వారా మానసిక శారీరక ధృడత్వం ఏర్పడుతుందని అన్నారు. క్రీడల ద్వారా శారీరిక అభివృద్ధితో పాటు మానసికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని మనలోని చెడును బమటకు పంపి మంచిని పెంచేలా క్రీడలు మనల్ని నియంత్రిస్తాయని తెలిపారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు శారీరక ఆకృతికి కోల్పోతున్నారని అన్నారు. క్రీడలు మానసిక సంతోషం కోసం ఆడాలని సూచించారు. క్రీడలలో విజయం మనలో నూతన ఉత్తేజాన్ని పెంపొందిస్తే ఓటమి మరో అడుగు వేయటానికి నూతన ఆలోచనలు రేకెత్తిస్తుందని జీవితంలో ఎదురయ్యే అనుకూల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్రీడలు ఒక మంచి సాధనంగా ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా క్రీడలు సమాజంలో విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని క్రీడలు ఒక మంచి స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించి వ్యసనాలను దూరం చేస్తాయని క్రీడల పట్ల అందరూ ఆసక్తితో ప్రతి ఒక్కరు కూడా క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని క్రీడాల పట్ల ఆసక్తి కలిగి ముందుకు సాగాలని కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ సి.ఏస్.సిద్దు సూచించారు. దేశంలోని వివిధ ప్రాంతాల యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి, దేశం యొక్క ఐక్యమైన మరియు క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశం యొక్క గొప్ప సంఘటిత శక్తులలో ఒకటిగా ఉండటానికి ఎన్.సి.సి కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకోటయ్య, కేర్ టేకర్ బి నాగమల్లికార్జునరావు, ఎక్స్ సుబేదార్ అబ్దుల్ బైగ్, 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితే, ఆర్మీ సిబ్బంది మరియు ఏ ఎన్ ఓస్ తదితరులు పాల్గొన్నారు.

## డా కె.ఎల్.పి.లో రోబోటిక్స్ పై టెస్లా హౌస్ ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సు



**గుంటూరు : మే 24( ఆంధ్రపత్రిక ):** స్థానిక జె.కె.సి. కళాశాల రోడ్డునందు గల డాఎకె. ఎల్.పి పాఠశాలలో వేసవి సెలవులను పురస్కరించుకొని మే 12వ తేదీ నుండి 24 వ తేదీ వరకు 6 నుండి 10 వ తరగతి విదాలీర్థులకు టెస్లాహౌస్ ద్వారా రొబోటిక్స్ పై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేశామని పాఠశాల సెక్రటరీ , కరస్పాండెంట్ డాఎ కె. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్సంగా డా? కె. కృష్ణప్రసాద్ ప్రసంగిస్తూ టెస్లాహౌస్ ద్వారా మా పాఠశాలలో చదివే విద్యార్థులకు రొబోటిక్స్ మీద అవగాహన కల్పిస్తున్నాము అని, రొబోటిక్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు సైన్స్, సెన్సార్స్, మోటార్స్, ప్రోగ్రామింగ్ మీద పట్టు సాధించడానికి వీలు పడుతుందని మరియు భవిష్యతే రాబొటికికి, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కు ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులు రొబోటిక్స్ పట్ల వారికున్న ఉత్సుకతతో నేర్చుకోవడం సులభతరం అవుతుందనే ఉద్దేశ్యంతోనే టెస్లా హౌస్ ద్వారా కె.ఎల్.పి స్కూల్లో 2 వారాల రొబోటిక్స్ వర్క్ షాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థు లందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని రోబోటిక్స్ పై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సెక్రెటరీ కరస్పాం డెంట్ డా. కె. కృష్ణప్రసాద రావు, పిన్సిపల్. వై. రథిని చౌదరి, ఎ ఓ, కె. వెంకట్రావు అభినందించారు.

## ఎన్.సి.సి. విద్యార్థులకు ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందంచే అవగాహన




**గుంటూరు : మే 24( ఆంధ్రపత్రిక ):** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరం నందు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజీవ్, రాబిన్ కుమార్ల ఆధ్వర్యంలో ఎన్.సి.సి బాలికలకు విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాణాలు కాపాడుకునే పద్దతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరదలు వంటి విపత్తులు సంభవిం చినప్పుడు కావలసిన పరిక రాలు, వాటిని తయారు చేసుకునే విధానం మరియు వాటి ద్వారా భాధితులను ఎలా కాపాడుకోవాలి వంటి అంశాలపై అవగా హన కలిగించి శిక్షణను అందించారు. విపత్కర పరిస్థితుల్లో సమాజంలో సేవ చేయాలసి పరిస్థితులు ఎదురైనప్పుడు అనుసరించవలసిన పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగా హన కల్పించారు. అదేవిధంగా సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు సమాజం పట్ల బాధ్యతతో పక్కవారికి ఏ విధంగా సహాయం అందించాలని అంశాలను కూడా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.వీ.ఎన్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ పట్వాల్, వివిఐటి ఎన్.సి.సి ఆఫీసర్ డా ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి



**బాపట్ల ,మే 24(ఆంధ్రపత్రిక):** పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అధికా రులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరే ట్లో జరిగింది. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు బాధ్యత ఏఆర్ఓలదేనని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. అపోహలు, నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు ఆయన సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సగటున రెండు వేలకు పైగా ఓట్లు ఉన్నాయన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు మూడు రౌండ్స్ లో పూర్తి చేయా ల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పత్రాలున్న కవర్లను స్కానింగ్ చేసే సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈసీఐ స్థిరమైన నిబంధనలు తెలుసుకుని వాటినే అనుసరిం చాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల పరిశీలన సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోఓ హ్యాండ్ బుక్ లను ఏ ఆర్ ఓ లు అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శ కాలపై అధికారులు పూర్తి స్థాయి లో అవగాహన ఉండాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

ఈటీపీబీఎస్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్ధంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసీఐ మార్గదర్శకాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్, ఉప కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఐటి నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, వివిధ విభాగాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ముందస్తుగా నిర్ణయించిన వ్యక్తులు మాత్రమే అనుమతించాలి



**బాపట్ల ,మే 24(ఆంధ్రపత్రిక):** ఓట్ల లెక్కింపు కేంద్రాలలోకి ముందస్తుగా నిర్ణయించిన వ్యక్తులను మాత్రమే అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాల నిఘా నిరంతరం కొనసాగాలన్నారు. విధులకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఒక మార్గం, అభ్యర్థులు వారి ఏజెంట్లు వెళ్లడానికి వీలుగా మరొక మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మార్గాల వద్ద దిక్సూచి బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా ఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పర్చూరు, రేపల్లె, వేమూరు ఆర్వోలు జి.రవీందర్, వసంతరాయుడు, హేలా షారోన్, పాల్గొన్నారు.

## జగనన్న జైత్రయాత్రతో విపక్షాలకు వణుకు ఎన్నికల ముందే డిసైడ్ అయిన వైసీపీ గెలుపు

**తుళ్ళూరు సూరి బాబూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి**



**గుంటూరు , మే 24( ఆంధ్రపత్రిక ):** రానున్న ఎన్నికల ఫలితాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చారిత్రాత్మక ఎన్నికలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తుళ్ళూరు సూరి బాబూ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుంటూరులో విలేక రులతొ ఆయన మాట్లాడుతూ ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా 2024 సార్వత్రిక ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండి పోతా యని తెలిపారు. ఇవి మన పేదలు, మన రైతులు, మన పిల్లలు, మన అక్కచెల్లెమ్మలు, మన అవ్వా తాతలు, మొత్తంగా మన పేద బిసి బడుగు బలహీన సామాజిక వర్గాల తలరాతలు, భవిష్యత్తును వచ్చే 5 ఏళ్ళలో నిర్దేశించే క్రియాశీలకమైన ఎన్నికలని ఆయన వెల్లడిం చారు. అన్ని దారులు జగనన్న కోసమే అందరి దృష్టి జగనన్న మీద నే అన్నట్లు జన ప్రభంజన నీరాజనాలతో జయప్రదంగా సాగుతున్న జగనన్న జైత్ర యాత్ర చూసి విపక్షాలకు వెన్నులో వణుకు పుడుతు న్నట్లు సూరి బాబు ఎద్దేవా చేశారు. ఒకరకంగా చెప్పాలంటే ఎన్నికల కు ముందే కూటమి ఓటమి ఖరారైందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఓటమి భయంతోనే మంచి చేసి ప్రజల మనసు గెలిచిన ముఖ్య మంత్రి వైయస్ జగన్ ముందు నిలవలేక కుట్రలు, కుతంత్రాలు, మోసపూరిత మాటలతో నానా జాతి సమితి మొత్తం నానా యాగీ చేస్తుందని ఆయన నిందించారు. జగన్‌ను ఒంటరి చేసి ఓడించాలని విలువలు విశ్వసనీయత లేని వారంతా ఒకవైపు జనాన్ని ఒంటిచేత్తో గెలిపించాలన్న గట్టి సంకల్పంతో జగనన్న ఒక్కడే మరోవైపు నిలిచిన నేపథ్యంలో మంచికి మోసానికి జరుగుతున్న యుద్ధంలో ఏ పక్కన నిలబడాలన్న నిర్ణయానికి ప్రజలంతా ఎప్పుడో వచ్చేశారని ఆయన తెలిపారు. ఇక తీర్పు రావడమే తరువాయి అని చెప్పారు. ఎవరిని కుట్రలు చేసిన రానున్న ఎన్నికల ఫలితాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరోసారి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక ప్రజాసంక్షేమ పాలనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి రానున్న ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తారని ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారు అని తెలిపారు.కేవలం ఓటమి భయంతోనే టీడీపీ శ్రేణులు వైసీపీ కార్యకర్తల మీద నాయకుల మీద మాత్రమే కాకుండా వైసిపికి ఓటు వేసిన ప్రజల మీద కూడా దాడులు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పద్ధతి కాదని అన్నారు. రానున్న సార్వత్రికి ఎన్నికల ఫలితాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని అన్నారు.

## కొరిశపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద లారీని దాటబోయి బోల్తా పడిన కారు ఐదుగురికి తీవ్రగాయాలు

**కొరిశపాడు ,మే24 (ఆంధ్రపత్రిక):** మద్రాస్ కలకత్తాజాతీయ రహదారి పై కొరిశపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద దిగుడులో చిలకలూరిపేట వైపు నుండి ఒంగోలు వైపు వెళుతున్న కారు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ముందుగా వెళుతున్న లారినీ అదిగమించే క్రమంలో లారినీ ఢీకొని ప్రమాదానికి గురైనది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు కారు కూడా మూడు పల్టీలు కొట్టి తిరగబడింది కొరిశపాడు గ్రామా నికి దగ్గర కావటం వలన స్థానికులు వెంటనే స్పందించి వీరిని కారు లోనుండి బయటకు తీసి సపర్య లు చేశారు. సమయానికి జాతీయ రహదారిపై అటుగా వెళుతున్న అంబులెన్సు ని అపి క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక పోలీసులు సమయానికి అందుబాటులోకి రాలేదు. క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది



## కల్వర్టులునిర్మించారు- రక్షణగోడలు మరిచారు

**పంగులూరు జనకవరం గ్రామాలమధ్య దుస్థితి.**

**కొరిశపాడు ,మే24 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన జె పంగులూరు నుండి జాతీయ రహదారికి అనుసంధానంగా రేణింగవరం వరకు 10 కిలోమీటర్లు పొడవూన పంగులూరు జనకవరం, కొండ మూరు గ్రామాలను కలుపుతూ రేణింగవరం ఉన్న పాత గ్రావెల్ రోడ్డున గత ప్రభుత్వం తారురో డ్డుగా మార్చినది. రేణింగవరం, కొండమూరు, జనకవరం గ్రామా లలో సిమెంట్ రోడ్డుచిన్నచిన్న కల్వ ర్టులు నిర్మించారు. అయితే పంగు లూరు జనకవరం గ్రామాల మధ్య రెండు పంటవాగుల మీదవంతెన కాకుండా రెండువాగులకు ఒకటేవిధంగా కల్వర్ట్ ను తూముల ద్వారా నిర్మించారు. అయితేపక్కన రక్షణగోడలు మాత్రంనిర్మించలేదు. అటువైపు ప్రయాణం చేసే వాహన దారులు, పశువులు ఆధ మరిచి ఉంటే వాగులో జారిపడవలసినదే!! ఇప్పటికయినా అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించ వలసినదిగా మండల ప్రజలు, బాటసారులు పశువుల కాపారులు కోరుతున్నారు



## డిప్యూటి ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**బాపట్ల ,మే24 (ఆంధ్రపత్రిక):** డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ చేపట్టే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో సమావేశం జరిగింది. బాపట్ల జిల్లాలో ఈనెల 25వ తేదీన ఏపీపీఎస్సీ పరీక్ష జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి చెప్పారు. జిల్లాలో 200 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కాబోతున్నారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. చీరాల పరిధిలోని సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, క్యాలిక్యూలేటర్, ట్యాబ్స్, ఐప్యాడ్, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, హ్యాండ్ బ్యాగులు, రైటింగ్ ప్యాడ్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షగా ఏపీపీఎస్సీ నిర్వహిస్తోందన్నారు. అభ్యర్థులను ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. ఉదయం 8:30 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు జయంతి, విజయనిర్మల, వేటపాలెం తహసిల్దార్ కృష్ణకాంత్, ఉప తహసిల్దార్ భాగ్యరాజు, వైద్య ఆరోగ్య శాఖ నుంచి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను ఉల్లంఘించిన ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించి పార్టీల గుర్తింపు రద్దు చేయండి

**లోక్ తాంత్రిక్ జనతాదళ్ ఎంపి గుంటూరు అభ్యర్థి ఇంజనీర్ బూరుగ రత్నం.**



**గుంటూరు : మే 24( ఆంధ్రపత్రిక ):** ఇటీ వల రాష్ట్రంలో పార్లమెం టు శాసనసభ లకు జరిగిన ఎన్నికలలో ఎన్నికల కమిషన్ ఆదే శాల ను తుంగలో తొక్కి పార్లమెంటు శాసన సభ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ప్రచారాలకు ఖర్చు పెట్టడంతో పాటు ఓటర్ల ప్రలోభాలకు ఖర్చుపెట్టారని కనుక ఎన్నికల కౌంటింగ్ ను తక్షణం నిలిపివేయాలని, అభ్యర్థుల ఖర్చులపై నిగ్గు తేల్చి, ఆ అభ్యర్థుల ను అనర్హులుగా ప్రకటించి వారి పార్టీల గుర్తింపును రద్దు చేయాలని లోక్ తాంత్రిక జనతాదళ్ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఇంజనీర్ బూరుగ రత్నం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగో పాలరెడ్డిని కలసి వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు అభ్యర్థి 95 లక్షలు ఖర్చు చేయాల్సి ఉన్నద ని అలాగే అసెంబ్లీ కి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల వరకు ఖర్చు చేయాలని చట్టం చెబుతున్న ఆదేశాల ను ఏమాత్రం పాటించకుండా కోట్లాది రూపాయలు వెచ్చి చ్చి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం పాలు చేశారని ఆరోపించారు. కోట్ల రూపాయలు కుమ్మరించి అధికారాన్ని చేపట్టే ప్రజా ప్రతినిధులు రేపు అనేక రెట్లు సంపాదించు కోవడానికి పార్లమెంటు శాసనసభల్లో అడుగు పెట్టే అవకాశం ఉన్నదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి ఈ అంశా లపై తక్షణం ప్రచారం విచారణ చేసి చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చబోతున్నా మని ఆయన తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా నుండి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ఉన్నారు.

## విభిన్న ప్రతిభావంతులను గుర్తింపుకు సర్వే




**బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం,మే 24( ఆంధ్రపత్రిక ):** మే 1వ తారీఖు నుంచి జూన్ 9వ తారీఖు వర/కు మండలంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులను గుర్తించటానికి భవత కేంద్రం ఉపాధ్యాయులు అయిన ఎన్.లక్ష్మీ ప్రసన్న, సిహెచ్ చందన సర్వే నిర్విహిస్తున్నారు. ఈ సర్వే డోర్ టు డోర్ చేస్తున్నారు. ఈ సర్వేకి అంగన్ వాడి కార్యకర్తలు మరియు సచివాలయాలలో ఉన్న ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో కొనసాగుతుంది. ఈ సర్వేల భాగంగా ఈ రోజు చింతాయిపాలెం సచివాలయం పరిధిలో సర్వే నిర్వహించడం జరిగింది. సర్వే ఎలా జరుగుతుందో అని సందర్శించటటానికి జిల్లా ఐ.ఈ డి కోఆర్డినేటర్ జ్యోత్సు మరియు డి.సి.డి.ఓ. చారులత సందర్శిం చడం జరిగింది.

అక్కడ పిల్లల్ని గుర్తించేందుకు సహకరించిన వెల్ఫేర్ ఎచ్చేకేషనల్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణను మరియు ఈ పిల్లల్ని గుర్తించిన IERP లు అయిన లక్ష్మ ప్రసన్న, చందనము అభినందించారు. అదే విధంగా ఈ 0 to 18 సంవత్సరాలు లోపు పిల్లలను గుర్తించటానికి కొనసాగుతుంది.

## వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో
## ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ భూమి కాలువ గట్లపై

# అక్రమణల కబ్జాపై అధికారుల ఉదాసీనత.....?

## అనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



**కలిదిండి మే 24( ఆంధ్రపత్రిక ):** ఏలూరు జిల్లా కలిదిండి మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గోపాలపురం పంట కాలువ వంతెన దగ్గర నుండి కలిదిండి ఆర్ఎంబి రోడ్డు వరకు కాల్వ గట్లపై రెండు పక్కల ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ భూమి భూ కబ్జాకు గురైందని మండల సర్వేయ ర్, విలేజ్ సర్వేయర్ సర్వే చేసి ఆక్రమణలు గుర్తించి, ఆక్రమణకు సంబంధించిన నివేదికను ఇరిగేష న్ శాఖ వారికి పంపించి మూడు నెలలు దాటిన నేటి వరకు ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇరిగేషన్ శాఖ ఏఈవారిని వివరణ కోరగా ఆక్రమణలకు గురైన మాట వాస్తవమని, సదురు ఆక్రమణలకు సంబంధించిన వివరాలు వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి లేఖ రూపంలో పంపడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శి వారు సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 188 ది :21-7-2011 ప్రకారం వాటర్ బాడీస్ లో ఉన్న కాలువ గట్లు గాని, పంచాయతీ చెరువులు, చెరువుగట్టు గాని, కుంట, వాగు వంక గెడ్డ డొంకలు, కూడా పంచాయతీ పరిధిలోని పంచాయతీ ఆస్తులుగా, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్ట ప్రకారం 1905 భూ ఆక్రమణల నిరోధక చట్టం(7) ప్రకారం ఆక్రమణలు తొలగించవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఏఈ వివరణ తెలియజేశారు. ఈ విషయంపై మండల పంచాయతీ విస్తరణ అధికారి వారిని వివరణ కోరగా కాలవగట్లపై ఉన్న ఆక్రమణలు గుర్తించిన మాట వాస్తమని పంచాయతీ కార్యదర్శి పలువురు భూకబ్జాదారులకు, నోటీసులు జారీ చేశారని, పంచాయతీ కార్యదర్శి వారిని అడిగి వివరణ చెప్తానని తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ భూమిపై పలువురు భూ కబ్జాదారులు కన్నేసి రేకుల షెడ్లు, తాటాకు పాకాలు, నిర్మించుకున్న, ఇక్కడ ఉన్న ప్రభుత్వపంచాయతీ ఆస్తులు కాపాడవలసిన పంచాయతీ కార్యదర్శి పంచాయతీరాజ్ చట్టాన్ని సుప్రీంకోర్టు ఇచ్చిన 188 జీవో నెంబర్ చట్టాన్ని తుంగలో తొక్కేస్తున్నారు. ఒకవైపు ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ దానితో మాకు ఏమాత్రం సంబంధం లేనట్టు, అదేవిధంగా అధికారులు పాలన కొనసాగుతున్నప్పటికీ, అధికారులందరూ మా చెప్పు చేతల్లో ఉండేవారే అన్నట్లుగా కబ్జాదారులు పేట్రేగిపోతున్న తరుణంలో, స్థానిక అధికారులు సైతం ఉదాసీనత ప్రదర్శిస్తూ, ప్రభుత్వ భూకబ్జాదారులకు అండగా నిలబడుతున్నారా అంటూ పలు సందేశాలను స్థానిక గ్రామపంచాయతీ ప్రజలు బహిరంగంగానే వ్యక్తం చేయడమే కాకుండా, అధికారులే భూమిని కట్టబెడుతున్నారా అన్న సందేశాలు తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతున్నాయి. కాలువ గట్లపై ఉన్న ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ భూమిని కబ్జాదారులు వాటాల వారీగా పంచుకుంటూ, కబ్జాకు పాల్పడుతున్నప్పటికీ స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల, స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర అసహాన్ని ఆక్రోసాన్ని అధికారులపై వ్యక్తపరుస్తున్నారు. ఇది ఇలా ఉంటే స్థానిక భూకబ్జా అధికారుల కనుసన్నంలోనే జరుగుతుందా అని పలువురు గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమపై ఉన్న అనుమానాన్ని పటాపంచలు చేసేలా, ప్రభుత్వ భూమి కబ్జాదారుల ఆక్రమణల తొలగించి, కాలువ గట్లపై ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కబంధ హస్తాల నుండి, ప్రభుత్వ ఆస్తులను రక్షించి కాపాడుకోవాలని, గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు ముక్తకం ఠంతో డిమాండ్ చేస్తున్నారు.

ఈ పంచాయతీ కార్యదర్శి ఈ మండలంలో దాదాపు 8, 9 సంవత్సరాలుగా, ఐదారు పంచాయ తీల విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యదర్శి తో పాటు, వచ్చిన పంచాయతీ కార్యదర్శులు అందరూ బదిలీ అయ్యి వెళ్లిపోయారు, కానీ ఈ కార్యదర్శికి బదిలీ జీవో కాపీ వర్తించదు. దీనిపై జిల్లా మండల పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ వా రు ఈ ఆక్రమణలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటార, లేక క్రింది స్థాయిలో అధికారులు మరొ సారి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటారా, ఆక్రమణలు తొలగిస్తారా అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## గ్రామస్తులకు అవగాహన ఇస్తున్న ఎస్సై భారతి!



**పాలసముద్రం మండలం మే 24(ఆంధ్రపత్రిక):** ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాలసముద్రం ఎస్ఐ భారతి అన్నారు. శుక్రవారం బలిజకండ్రిగ గ్రామం దళితవాడలో గ్రామస్తులతో ఎస్ఐ భారతి సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె సమావేశంలో గ్రామస్తులతో మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన పోలింగ్ తర్వాత గ్రామీణ, ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఉండేందుకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ రోజున జరిగిన చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే ఆ రోజుతోనే మరచిపోవాలని, మరళా పునరావృతం కాకుండా చూసుకోవాలని రాజకీయ నాయకులు, ప్రజలను కోరారు. బైండ్‌వర్ కేసులు నమోదు చేసిన వారు ఎటువంటి ఘర్షణలకు పాల్పడరాదని, వారు ఎటువంటి ఘర్షణు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రధానంగా బాణసంచా కాల్చరాదన్నారు. బాణసంచా తయారీ చేసేవారు ఎవరికైనా విక్రయించాలంటే ముందస్తు పోలీసుల అనుమతి పొందాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వచ్చే నెల 4న కౌంటింగ్ అయిన తరువాత కూడా గ్రామాల్లో ఎటువంటి సమావేశాలు, సభలు, ర్యాలీలు ఏర్పాటు చేయరాదన్నారు. అలా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎస్సై భారతి కోరారు.

## చీరాలలో 'మాబ్ ఆపరేషన్'
## మాక్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు



**చీరాల,మే 24(ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నా తాము సిద్ధం అని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం చీరాల పట్టణంలో మాబ్ ఆపరేషన్ చేపట్టారు. అల్లరి మూకలు విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్య వహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను పరిరక్షించటమే లక్ష్యంగా పోలీసు చర్యలుంటాయన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర రావు పర్యవేక్షణలో, జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ఇన్స్పెక్టర్ లు, రిజర్వు పోలీస్ సిబ్బంది గడియారం స్థంభం సెంటర్ వద్ద "మాబ్ ఆపరేషన్" మాక్ డ్రిల్ నిర్వహించారు. ముందుగా ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు. అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట. అది వినకపోతే పై అధికారుల అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట. ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించుట. లాఠీ చార్జ్ చేపట్టుట. ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయుట. అప్పటికి పరిస్థితి అదుపులోకి రాక పోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా అత్యంత పరిపక్వతతో ప్రదర్శించారు. బాపట్ల జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను కట్టడి చేసేందుకు, జన సమూహాలను నిలువరించుటకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో మాబ్ ఆపరేషన్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందన్నారు. దీని ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది. ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు అనే దాని గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకుగాను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు ప్రజలు జూన్ 4న జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ ముగిసిన అనంతరం ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ అభ్యర్థులు ఎవరు గెలిచిన, ఓడినా సంయమనంతో వ్యవహరించాలని, సెక్షన్ 144 సి.ఆర్.పి.సి , 30 ఏపీ పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున రెచ్చగొట్టే విధంగా ఏటువంటి వ్యాఖ్యలు చేయరాదని, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించుకోవడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేవిధంగా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు మెలగాలని, ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించిన, ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడిన అలాంటివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీ షీట్స్ కూడా తెరవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి. ప్రసాద్, చీరాల I వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ పి. శేషగిరి రావు , చీరాల II వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ సోమశేఖర్ , అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ , వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి , టౌన్ ఎస్సైలు, వేటపాలెం ఎస్.ఐ, చీరాల రూరల్ ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ కు అధికారులు సంసిద్ధతతో ఉండాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం,మే 24(ఆంధ్రపత్రిక):** జూన్ 4న కృష్ణా యూనివర్సిటీ లో జరిగే ఓట్ల లెక్కింపుకు అధికారులంతా పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని స్పందన సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి ఆర్వోలు, ఏఆర్వోలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శిక్షణా తరగతులు నిర్వహించారు. స్ట్రాంగ్ రూముల నుండి కంట్రోల్ యూనిట్ బాక్సులను కౌంటింగ్ హాలుకు తీసుకువచ్చే విధానం దగ్గర నుండి వాటికున్న సీళ్ళను పరిశీలించుకుని ఓపెన్ చేయడం, ప్రతి రౌండ్ కి ఫలితాలు ప్రకటించే విధానం, కౌంటింగ్ పూర్తి అయ్యాక తిరిగి ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చడంపై ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్లను లాటరీ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. ఆ రోజున నిర్వర్తించవలసిన బాధ్యతలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, అందుకు ఆర్వో హ్యాండ్ బుక్, ఈవీఎం మాన్యువల్సును చదివి అవగాహన ఏర్పరచుకోవాలని, తద్వారా ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించడం జరుగుతుందని, వాటి ఫలితాలను మాత్రం ఈవీఎంల లెక్కింపు ఫలితాలతోనే ప్రకటించటం జరుగుతుందన్నారు.

ఈ ప్రక్రియ మొత్తం సీసీటీవీల పర్యవేక్షణతో పాటు వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థుల ఏజెంట్లు సంబంధిత ఆర్వోల అనుమతి లేకుండా కౌంటింగ్ హాలు నుండి బయటకు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ ల ఓట్లను జాగ్రత్తగా పరిశీలించాలని, చెల్లిన, చెల్లని ఓట్ల విషయంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. కంట్రోల్ యూనిట్లలోని ఓట్లను లెక్కించే క్రమంలో సందేహాలు ఉన్న ఏజెంట్లకు వారి కోరిక మేరకు తిరిగి అభ్యర్థులకు పోలైన ఓట్లను చూపించవచ్చన్నారు.

ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే ఆయా ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చి సీళ్ళు వేసేంతవరకు అంతే పూర్తి బాధ్యతగా అధికారులు వ్యవహరించాలన్నారు. ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకే మొదలవుతుంది కనుక అధికారులు, సిబ్బంది ముందుగానే కేంద్రానికి చేరుకుని లెక్కింపు ప్రక్రియకు ముందు చేపట్టవలసిన పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై అవనిగడ్డ నియోజకవర్గ ఆర్వో సుబ్రహ్మణ్యం, ఈవీఎంల ఓట్ల లెక్కింపుపై పెనమలూరు నియోజకవర్గ ఆర్వో డి రాజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం ఈవీఎంల భద్రత అంశంపై గుడివాడ ఆర్వో పి పద్మావతి, మచిలీపట్నం ఆర్ఓ ఎం వాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చివరిగా మాక్ కౌంటింగ్ ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, ఏడు నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే 'శ్రీ మాతా వైభవం'
## అద్వితీయమైన ప్రవచనం- మొదటి రోజు





**విజయవాడ,మే 24(ఆంధ్రపత్రిక):** దేవస్థానం ఆధ్వర్యంలో 24, 25వ తేదీలలో సాయంత్రం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిచే 'శ్రీ మాతా వైభవం' గురించి ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసిన సందర్భంగా ఈరోజు సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు తుమ్మలపల్లి కళాక్షేత్రం నకు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావు మంగళ వాయిద్యముల నడుమ ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యములు, ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణాల నడుమ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతుల వారు జ్యోతి ప్రజ్వలన చేయగా, ఆలయ వైదిక సిబ్బందిచే కనకదుర్గ అమ్మవారికి పూజలు జరిపిన అనంతరం చాగంటి వారు వేదిక పై ఆసీనులయ్యారు. అనంతరం ఆలయ ఈవో గారు గారు చాగంటి వారి గొప్పదనమును పద్య రూపములో వివరించి, చాగంటి వారిని ప్రవచన కార్యక్రమంను ప్రారంభించవలసినదిగా కోరగా చాగంటి వారు కార్యక్రమంను ప్రారంభించి "శ్రీ మాతా వైభవం' గురించి వారి అద్వితీయమైన ప్రవచనంను ఇచ్చారు. ఈ కార్యక్రమంనకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యక్షముగా వీక్షించారు.

మరియు ఇక్కడికి రాలేని వారి కోసం దేవస్థానం వారు యూట్యూబ్ ద్వారా Kanakadurga TV అను యూట్యూబ్ ఛానెల్ ద్వారా లైవ్ ను ఏర్పాటు చేయడమైనది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమం నకు గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్ , జస్టిస్ జ్యోతిర్మయి, దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఐఏఎస్ దంపతులు, దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ ఆజాద్ మరియు పలువురు ప్రముఖులు విచ్చేశారు. మొదటి రోజు కార్యక్రమం ముగిసిన అనంతరం చాగంటి వారికి పండ్లు అందజేసి సన్మానించారు. మరలా రేపు అనగా 25-05-2024 సాయంత్రం 6 గం. లకు ప్రవచనం కార్యక్రమం జరగనున్నది.

## తిప్పాలెం నుండి అక్రమంగా మట్టి తోలకాలు

### పట్టించుకోని అధికారులు



**తృటిలో తప్పిన పెను ప్రమాదం -కరెంటు స్తంభాన్ని ఢీకొన్న మట్టి ట్రాక్టర్ -పూరి గుడిసెపై పడిన విద్యు త్ స్థంభం -కరెంటు పోవడంతో తప్పిన పెను ప్రమాదం**

**అవనిగడ్డ 24 మే (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ వైసీపీ నాయకుల అక్రమ మట్టి తరలింపు మాత్రం ఆగడం లేదు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి / ఇసుక తోలుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు కూడా ఏమి మాట్లాడలేక మౌనంగా చూస్తూ ఉండిపోతున్నారు. తాజాగా అవనిగడ్డ మండల పరిధిలోని తిప్పపాలెం గ్రామము నుండి అక్రమంగా ట్రాక్టర్లతో మట్టి తరలిస్తుండగా, ఆ ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. స్థంభం పక్కనే ఉన్న పూరి గుడిసె పై పడగా, వైర్లు తెగిపోయి వెంటనే కరెంట్ పోవడంతో పెను ప్రమాదం తప్పింది. లేకపోతే పూరి గుడిసె అగ్నికి ఆహుతయ్యి ఒక కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి దాపురించేది. అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఈ మట్టి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరగడంతో విద్యుత్ శాఖ అధికారులు సైతం వెనువెంటనే స్పందించి బాహ్యప్రపంచానికి తెలియకుండా విద్యుత్ స్తంభాన్ని హడావుడిగా మార్చివేశారు. అడ్డుఅదుపు లేకుండా గ్రామాలలో అతి వేగంగా ట్రాక్టర్లను నడుపుతుండటంతో గ్రామాలలో ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి / ఇసుక రవాణా ను అడ్డుకుని ప్రజల ఆస్తి, ప్రాణాలను కాపాడతారని ఆశిద్దాం.

## దాన్యం డబ్బులు ఇవ్వకుండా వ్యాపారి పరారి

### వ్యాపారి ఇంటి ముందు రైతులు ఆందోళన

**నూజివీడు ,మే 24(ఆంధ్రపత్రిక):** నూజివీడు మండలం అన్నవరంకు చెందిన మల్లూరు చంద్రశేఖర్, మల్లూరు సురేష్ అనే వ్యాపారులు ఇరువురు అన్నదమ్ములు. వీరిద్దరూ కలిసి అన్నవరం, ముక్కొల్లుపాడు, సుంకొల్లు, దిగవల్లి, ముసునూరు మండలం సూరేపల్లి గొల్లగూడెం, చాట్రాయి మండలం సోమవరం, తుమ్మగూడెం ప్రాంతాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేశారు. రైతుల వద్ద నుంచి గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యంను డిసెంబరు, జనవరి నెలల్లో దాదాపు 400మంది రైతుల వద్ద నుంచి ధాన్యంను కొనుగోలు చేశారు. అయితే అప్పటి నుంచి రైతులు తమకు రావాల్సిన డబ్బుల కోసం తిరుగుతుంటూ వాయిదాలు పెడుతూ వచ్చి డబ్బులు ఇవ్వకుండా ఐదు నెలలు గడిపారు. రైతులకు దాదాపు రూ.4కోట్ల పైన నగదు చెల్లించాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఈనెల 15న మల్లూరు చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి తిరుపతి, కాణిపాకం వెళ్లి వస్తానంటూ అందరూ వెళ్లిపోయారు. ఈ విషయం తెలిసి రైతులు ఆయన ఇంటి వద్దకు వచ్చి అతని తమ్ముడైన సురేష్‌ను తమకు చెల్లించాల్సిన నగదు విషయమై అడుగుతుంటే తాను కేవలం లెక్కలు రాసేందుకు మాత్రమే ఉన్నానని, మా అన్నయ్య ఎవరికి ఎంత ఇవ్వాలో తనకు తెలియదని చెప్తున్నాడు. వారం రోజుల్లో వస్తానని వెళ్లాడని ఇంత వరకు రాలేదని పేర్కొంటున్నాడు. చంద్రశేఖర్ ఫోన్ నెంబరు స్విచ్‌ఆఫ్ వస్తోందని, మరో నెంబరుకు ఫోన్ చేస్తే రింగవుతుంది గాని ఎవరూ ఎత్తడం లేదని రైతులు చెబుతున్నారు. ఇలా పలువురు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## అనకాపల్లి జిల్లా శాంతికి మారుపేరుగా ఖ్యాతికి సహకరించాలి : ఎస్పీ మురళీకృష్ణ

**రావికమతం మే 24 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా శాంతికి మరో పేరుగా ఖ్యాతిని ఆర్జించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ కోరారు. స్థానిక తిరుమల కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన నియోజవర్గ స్థాయి రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి ఘర్షణలు వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు లేని జిల్లాగా ఇప్పటికే అనకాపల్లి జిల్లా ఉందన్నారు.

పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ప్రజలు రాజకీయ నాయకులు సంయమనం పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. గెలుపు ఓటములు సాధారణ మన్నారు వీటి కోసం శాంతియుతంగా ఉన్న గ్రామాలలో వర్గ పోరాటాలుకు తావు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేసు నమో దైన వారి భవిష్య త్తు నాశనం అవుతుందని తెలిపారు. డి.ఎస్.పి అప్పలరాజు మాట్లాడుతూ జూన్ ఆరో తారీకు వరకు జిల్లాలో సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించమన్నారు. బాణా సంచా కాల్పులు కూడా పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు వీటికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరి ంచారు. కౌంటింగ్ ఏజెంట్లుగా నియమకం కాబడిన నాయకులు పోలీసు వారు సూచించిన నిబంధనలు పాటించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్, కాగితం, పెన్ను, డిజిటల్ చేతి గడియారం, కాలిక్యులేటర్ వంటి డిజిటల్ వస్తువులు అనుమతి ంచమన్నారు. కొత్తకోట సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రావికమతం ధనుంజయ్ నాయుడు, కొత్తకోట ఎస్సై లక్ష్మణ రావు వీరితోపాటు బుచ్చయ్యపేట, రోలుగుంట, చోడవరం ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, నాలుగు మండలాలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పిన్నెల్లిని అనర్హుడిగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెదేపా సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. దీనికి సంబంధించి ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "మాచర్ల నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతమైనా సరైన బందోబస్తు ఏర్పాటు చేయలేదు. దేశంలో ఎక్కడా లేని రీతిలో హింస చోటు చేసుకున్నా అరెస్టు లేదు. ఈసీ అరెస్టు చేయాలని ఆదేశించినా పోలీసులు జాప్యం చేశారు. హింసాత్మక చర్యలకు సహకరించి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు. తెదేపా ఏజెంట్ నంబూరిపై హత్యాయత్నం చేసినా కేసు లేదు. కౌంటింగ్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారా అన్న అను మానం కలుగుతోంది. రాష్ట్రంలో పలువురు అధికార దుర్వినియోగానికి పాల్పడి, అధికార వైకాపాకు సహకరించే విధంగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో జరిగినంత అధికార దుర్వినియోగం, అక్రమాలు, హింసాకాండ మరే రాష్ట్రంలో లేదు. పిన్నెల్లిని అరెస్టు చేసి ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి. కౌంటింగ్కు సీఈసీ రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి. భద్రతా చర్యలను స్వయంగా ఎన్నికల కమిషనే పర్యవేక్షించాలి" అని కనకమేడల డిమాండ్ చేశారు.

# భక్త జన సంద్రంగా తిరుమల..!

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి దర్శనం కోసం బారులు తీరి ఉన్నారు. వీరికి 20 గంటల్లో దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లో నిలబడ్డ భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అల్పహారం, పాలు, తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా జూన్ 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు వెల్లడించారు. కాగా నిన్న స్వామివారిని 65,416 మంది భక్తులు దర్శించుకోగా 36,128 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# వైసిపి అధికారంలోకి రావడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

అనుకున్నట్లుగానే సిఎం ప్రమాణ స్వీకరం 9న విశాఖలో ఉంటుందని అన్నారు. విజయనగరంలో ఆయన మాట్లాడుతూ.. మే 9 న విశాఖలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు. గత ఐదేళ్లు ప్రజలుతో మమేకమై.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన చేపట్టాం. చేసిన ప్రతి పని, తీసుకున్న ప్రతి నిర్ణయం సామాన్య పౌరుడు ఆర్థికంగా ఎదిగేలా తీసుకున్నాం. సామాన్యుడు విధానంలో మార్పులు వచ్చాయి. విద్యా, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు టేసుకువచ్చాం. ఇవే విధానాలు మరలా కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలని కోరాం. విజయనగరం జిల్లాలో ఉన్న తొమ్మిది స్థానాల్లోనూ గడిచిన ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టారో..అదే విధంగా ఈ సారి పట్టం కడతారని విశ్వాసంతో ఉన్నాం. అవినీతి లేకుండా, మధ్య వర్తిత్వం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేశాం. అనుకున్న దాని కంటే రెండు శాతం ఎక్కువుగా పోలింగ్ జరిగింది. మా మీద నమ్మకంతో ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలని మంత్రి వ్యాఖ్యానించారు.పేదవారికి సంక్షేమం అండకూడదనేది చంద్రబాబు నైజమని మంత్రి బొత్సా సత్యనారాయణ అన్నారు. ప్రజలకు గుమ్మం ముందితే పాలన టీసుకువచ్చాం. వలింటీర్ వ్యవస్థను అమలు చేశాం. చాలా మంచి పేరు వచ్చింది. తద్వారా చాలా రాష్ట్రాలు వలంటీర్ వ్యవస్థను అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నాయి. ఏపీలో విద్యా వ్యవస్థను బలోపేతం చేశాం. ఫించన్ డబ్బులు ఇవ్వొద్దని ఎన్నికల కమీషన్ కు లేఖ రాశారు. చేయూత పథకాన్ని అడ్డుకున్నారు. ఆరోపించడం టీడీపీకి అలవాటే.. విశాఖలో కొంతమంది మీద దాడి జరిగితే దానికి రాజకీయ రంగు పులుమారు. కూటమి నేతలు ఎక్కువగా పోటీ చేసిన ఆ నాలుగు జిల్లాల్లోనే ఎస్పీ స్థాయి అధికారులను బదిలీ చేశారు. దానికి కారణం వారి చేసిన ఘటనలే. మా నాయకుడు చెప్పేసి వెళ్ళాడు. కానీ చంద్రబాబు, ఆయన కుమారుడు చెప్పకుండానే విదేశాలకు వెళ్ళిపోయారు. రాష్ట్రంలో ఎప్పుడు ఇలాంటి వాతావరణం లేదు. అల్లర్లు, దాడులు వంటి ఘటనలు కొనసాగించకూడదని కోరుతున్నా. విజయనగరంలో తొమ్మిదికి తొమ్మిది.. .రాష్ట్రంలో 175 కి 175 గెలుస్తాం.' అని ధీమా వ్యక్తం చేశారు.

# కౌటింగ్కు అంతా సిద్ధం కావాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉందని పలు విశ్లేషణలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు 500 ఓట్లకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కష్టించి పని చేసిన కార్యకర్తలు ఇళ్ళకు వెళ్లి కృతజ్ఞతలు తెలపాలని వెల్లడించారు. ఎన్నికల సమయంలో కూటమిలో ఉన్న సమన్వయం కౌంటింగ్ పక్రియలో కూడా ఉండేలా పనిచేయాలన్నారు. కాగా.. ఏపీలో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఏపీలో 67.99 పోలింగ్ శాతం నమోదైంది. కౌంటింగ్కు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ప్రధాన పార్టీల నాయకులు హడావుడి మొదలు పెట్టారు. కానీ.. పోలింగ్ రోజు ఘర్షణల నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని పలు ప్రాంతాలకు పోలీసులు సూచించారు. రాష్ట్రంలో గెలుపుపై ఎవరి అంచనాలు వారివి. సోషల్ మీడియాలో సర్వేలు వైరల్ అవుతున్నాయి. కూటమి అధికారం సాధిస్తుందని కొందరు.. మళ్లీ వైసీపీ గద్దే ఎక్కకడం ఖయమని మరి కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వేలు చూసిన ప్రజలు గంధరగోళానికి గురవుతున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలుసుకోవాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.

# ఎపిలో కౌంటింగ్పై సర్వత్రా ఉత్కంఠ..?

(మొదటి పేజీ తరువాయి)

దాడులకు తెగబడ్డారు. పోలింగ్ రోజున రాత్రి వరకు పోలింగ్ జరిగింది. దీంతోపాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా భారీగా పెరిగాయి. దీంతో జనం తీర్పు ఏ విధంగా ఉండనుందో అనే అంశం ఉత్కంఠ రేపుతోంది. ఆంధ్రప్రదేశ్లో 5 లక్షల 39 వేల 189 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. జూన్ 4వ తేదీన ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ వేసి లెక్కించాలనే అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 38 వేల 865 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్ కాగా.. తర్వాత స్థానంలో నంద్యాల జిల్లా ఉంది. ఇక్కడ 25 వేల 283 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు వేశారు. మూడో స్థానంలో కడప జిల్లా నిలిచింది. ఇక్కడ 24 వేల 918 పోస్టల్ బ్యాలెట్లు పడ్డాయి. అత్యల్పంగా నరసాపురంలో 15 వేల 320 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు పోల్ అయ్యాయి.పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల వివరాలు జిల్లాల వారీగా వచ్చాయి. దాంతో జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలి..? ఒక్కో టేబుల్లో ఎన్ని లెక్కించాలని అనే అంశంపై రిటర్నింగ్ అధికారులకు కేంద్ర ఎన్నికల కమిషన్ సమాచారం ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి ఎన్నికల సంఘానికి తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది. రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేకున్నా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని తెలుగుదేశం పార్టీ కోరింది. ఇందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా మౌఖికంగా అంగీకారం తెలిపారు. దానికి సంబంధించి లిఖితపూర్వకంగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ కోరింది.డిక్లరేషన్పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన సీల్ లేకపోయినా పరిగణలోకి తీసుకోవాలని కోరుతుంది. రిటర్నింగ్ అధికారి ఫాసిమెయిల్, గెజిటెడ్ ఆఫీసర్ సంతకం బాధ్యత ఎన్నికల కమిషన్ తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు భారీగా నమోదవడంతో అధికార వైసీపీలో కలవరం మొదలైంది. ఆ ఓట్లు తమకు మైనస్ అవుతుందని సందేహిస్తోంది. గతంలో కంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువుగా నమోదయ్యాయి.

# జగన్ మీకు సిగ్గుందా..?

(మొదటి పేజీ తరువాయి)

షర్మిల తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఇందుకు సంబంధించి ప్రచురితమవుతున్న పలు ఇతర వార్తా కథనాల మేరకు.. ఏపీలో చోటు చేసుకున్న ఓ ఘటన విషయమై ఆమె మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు. ' జగన్ నీకు సిగ్గుందా..? నీకు ఆడబిడ్డల ఉసురు తగులుతది. నా అక్కలు, నా చెల్లెమ్మలు, నా తల్లులు, నా అవ్వలు అంటూ జబ్బలు చరిచి, మైకుల ముందు గొంతు చించుకుని మొసలి కన్నీరు కార్చి, ఫేక్ ప్రేమలు ఒవలకబోసే ముఖ్యమంత్రి గారు.. మన రాష్ట్రంలో.. మీ పానలో మహిళల భద్రత విషయమై దేశమంతా చెప్పుకుంటోంది. లండన్ లోని వీధులలో పొర్లుదండాల మధ్య విహరిస్తున్న మీకు.. ఇక్కడి ఆర్తనాదాలు, హాహాకారాలు వినపడవు. రాష్ట్రానికి ఈ అత్యున్నత ర్యాంకులు మీ వల్ల రావు. మీరు, మీ మంత్రులు, ఇతర నేతలు సిగ్గుతో తలదించుకుంటారో.. లేక సిగ్గులేకుండా మిన్నకుండిపోతారో ననేది ప్రజలు గమనిస్తున్నారు' అంటూ ఆమె తీవ్ర స్థాయిలో మండిపడింది అంటూ ఆ వార్తా కథనాల్లో పేర్కొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీల్లో నెలకొంది. ఢిల్లీలో మొత్తం ఏడు సీట్లు ఉన్నాయి. అన్నింటిలోనూ బీజేపీ పోటీ చేస్తుండగా, కూటమి తరపున ఆప్ నాలుగు, కాంగ్రెస్ మూడు చోట్ల బరిలోకి దిగాయి. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన అభ్యర్థులను ఈసారి బీజేపీ మార్చేసింది. కాకపోతే ఢిల్లీ ఓటర్ల తీర్పు విభిన్నంగా ఉంటుంది. 2019లో బీజేపీకి విజయాన్ని కూడబెట్టిన హస్తిన ఓటర్లు, మరుసటి ఏడాది ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఆప్ వైపు మొగ్గు చూపారు. ఈసారి అక్కడ ఎన్నికల ఉత్కంఠబరితంగా సాగుతున్నాయి. సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, బెయిల్పై ఆయన రావడం ఒక ఎత్తయితే, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది ఒకరు ఎంపీ స్వాతిమాలీవాల్పై దాడి చేయడం వంటి ఘటనలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి. ఇదిలావుండగా ఢిల్లీ ఓటర్లను ఉద్దేశించి కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడిన వీడియోను ఆ పార్టీ విడుదల చేసింది. ప్రజాస్వామం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎన్నికలు చాలా ముఖ్యమైవని గుర్తు చేశారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తారాస్థాయికి చేరాయని వివరించారు. ఈ పోరాటంలో ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఢిల్లీతోపాటు యూపీలోని-14, హర్యానా- 10, బీహార్-8, బెంగాల్-8, ఒడిషా-6, జమ్మూకాశ్మీర్ ఒక్క స్థానానికి శనివారం ఉదయం పోలింగ్ మొదలుకానుంది.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం కల మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)



చేసిన వారు అధికారంలోకి రావడం కలని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హిమాచల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు.కాంగ్రెస్ మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి లబ్ది పొందాలని ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలకు ఇవ్వాలని చూస్తోంది. పశ్చిమ బెంగాల్లో అలాగే చేయాలని ప్రయత్నించడంతో కోల్కతా హైకోర్టు దీదీ సర్కారుకు మొట్టికాయలు వేసింది. రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది. వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. రానున్న ఎన్నికల్లో బీజేపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని మోదీ ఓటర్లను కోరారు. ఆరో దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల అధినేతలు ఏడో దశ ఎన్నికలపై దృష్టి పెట్టారు. దేశ వ్యాప్తంగా జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్లో మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన ఇవాళే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హిమాచల్ ప్రదేశ్లో మొత్తం 57,11,969 మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి మనీష్ గార్గ్ తెలిపారు. 2019లో 53,30,154 మంది ఉండగా 3,81,815 మంది ఓటర్లు పెరిగారని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు లోక్సభ నియోజకవర్గాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అన్ని సీట్లల్లో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అన్నింటా ఓడుతున్నా 400 సీట్లు ఎలా సాధ్యం

## ప్రచారంలో బిజెపికి మల్లికార్జున ఖర్గే ప్రశ్న



**బెంగళూరు,మే 24 :** ప్రతి చోట ఓడుతున్న బిజెపి పార్టీకి 400కు పైగా సీట్లు ఎలా వస్తాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ కు మెజారిటీ రాబోతోందని ఆయన అన్నారు. తన హోంటౌన్ కలబురగిలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఇండియా కూటమికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. ఎందుకంటే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. పైగా భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై పెద్ద దాడి జరుగనున్నదని ఆయన హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసి పాలిస్తోందన్నారు. అందుకనే ప్రజలు ఇండియా కూటమిని గెలిపించి బిజెపికి షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. అందుకనే ఇండియా కూటమి సానుకూలతలు ఎక్కువ ఉన్నాయన్నారు. బిజెపి తిరిగి అధికారంలోకి రాకుండా ఆపగలిగే సామర్థ్యం ఇండియా కూటమికే ఉందన్నారు. జూన్ 4 వరకు ప్రజలు ఆగాలని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాల ఆధారంగానే తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తన లెక్క(అంచనా) ప్రకారం బిజెపి ప్రతి రాష్ట్రంలో ఓడుతోందన్నారు. ఈసారి కాంగ్రెస్ సీట్లు పెరుగుతాయని కూడా ఆయన తెలిపారు. ఇండియా బ్లాక్ కు ఎక్కువ సీట్లు రాబోతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు.

# నేడు ఆరో దశ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార్ఖండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్లోని అనంతనాగ్-రాజౌరీ లోక్సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్పూర్, ప్రతాప్గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్గంజ్, అజంగఢ్, జౌన్పూర్, మచ్లిషహర్, భదోహి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ-మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్బాద్, రాంచీ, జంషెడ్పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్గంజ్ , శివన్, మహారాజ్గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్-రాజౌరి ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) లో చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీలలో జరుగనున్నాయి.

# అమిత్షాకు లైన్ క్లీయర్ చేస్తున్న మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అరవింద్ కేజీవ్రాల్ స్పష్టం చేశారు. అమిత్ షాను ప్రధానిని చేయడం కోసం.. ఆ పార్టీలోని సీనియర్ నేతలు శివరాజ్ సింగ్, వసుందర రాజే, ఖతర్ సాహెబ్, డాక్టర్ రమణ్ సింగ్లను పక్కన పెట్టారని ఆరోపించారు. నేడో రేపో యూపీ ప్రస్తుత సీఎం యోగి ఆధిత్యనాథ్ను సైతం పక్కన పెడతారన్నారు. అందుకు సంబంధించిన ప్రచారం సైతం ఇప్పటికే ప్రారంభ మైందని చెప్పారు. శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. 2019లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేజీవ్రాల్ గుర్తు చేశారు. బీజేపీలో 75 ఏళ్లు వచ్చినా.. ఆ వయస్సు దాటిన నాయకులంతా తప్పకుండా రిటైర్ కావాల్సిందేనని అమిత్ షా స్పష్టం చేశారన్నారు. అందులో ఎటువంటి రాజీ లేదని అమిత్ షా చెప్పారన్నారు. కావాలంటే.. నాడు అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు.. ఇంటర్నెట్లో చెక్ చేసుకోవచ్చునంటూ కేజ్రీవాల్ సూచించారు. అయితే ఆ రూల్ ప్రకారమే బీజేపీలోని సీనియర్లు ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ తదితరులంతా పార్టీ నుంచి తప్పుకున్నారన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీజేపీలో ప్రస్తుతమున్న నాయకాగణం సైతం ఆ రూల్ ప్రకారం నడుచుకోవాల్సిందేనని కేజీవ్రాల్ అభిప్రాయపడ్డారు. ఢిల్లీ మద్యం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహాడ్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం చేసుకోవాలంటూ సుప్రీంకోర్టులో ఆయన బెయిల్ పిటిషన్ వేశారు. నేపథ్యంలో కేజ్రీవాల్కు సుప్రీంకోర్టు ఇటీవల కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం ఢిల్లీలోని తన పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా బీజేపీ అగ్రనేతలను లక్ష్యంగా చేసుకొని కేజీవ్రాల్ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇందులోభాగంగా 2025, సెప్టెంబర్ 17వ తేదీతో ప్రదాని నరేంద్ర మోదీకి 75 ఏళ్లు వస్తాయన్నారు. బీజేపీ పెట్టుకున్న రూల్ ప్రకారం.. 75 ఏళ్లు వచ్చిన వారు రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ క్రమంలో మోదీ రిటైర్మెంట్ కాక తప్పదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మీ పార్టీ ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరంటూ బీజేపీ నేతలకు సూటిగా కేజీవ్రాల్ సవాల్ విసిరారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్ షా స్పందించారు. మూడోసారి కూడా ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీనే ఉంటారని అమిత్ షా స్పష్టం చేశారు. అమిత్ షాను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టేందుకు మోదీ ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్తున్నారని కేజీవ్రాల్ ఆరోపించారు.

# బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,మే 24 (ఆంధ్రపత్రిక):** ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమైందని, చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తే టిడిపి పార్టీ బాధ్యతలు లోకేశ్కు అప్పగించాలని టీడీపీ ముఖ్య నేత బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను లోకేష్కు అప్పగించాలన్నారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు ఉన్నారు.ఇదే సమయంలో అచ్చె న్నాయుడిపై బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాగా పని చేశారని కొనియాడారు. ఇప్పుడు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది.. మంత్రి వర్గంలోకి వెళ్లనున్నారని తెలిపారు. చంద్రబాబు అమరావతిలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. నారా లోకేష్ను టీడీపీ అధ్యక్షుడిగా ప్రకటించాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. తాను తన కోసం అడగడం లేదని.. పార్టీ కోసమే లోకేష్ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. నారా లోకేష్కు రాష్ట్ర పార్టీ సారధ్య బాధ్యతలు అప్పగిస్తే మరో 30 యేళ్లు టీడీపీకి తిరుగు ఉండదన్నారు. ఇటీవల జరిగిన పోలింగ్లో కూటమికే ప్రజలు పట్టం కట్టారని.. 130 స్థానాల్లో విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన బుద్దా వెంకన్న.. కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుతో పాటు.. లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి.. నలుగురు నాలుగు దిక్కులుగా పార్టీ కోసం పని చేశారని అన్నారు. గత ఎన్నికల్లో 23 సీట్లు డీపీకి వస్తే.. పార్టీ పని అయిపోయిందని, పదవులు అనుభవించిన వారే వెటకారం చేశారని బుద్దా గుర్తు చేశారు. ఈ ఐదేళ్లు టీడీపీ కోసం చంద్రబాబు కుటుం బం మొత్తం నిలబడిందన్నారు. వారికి అండగా లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమా ణ స్వీకారం చేసే ముహూర్తం కూడా ఖరారు అవుతుందని బుద్దా వెంకన్న అన్నారు. చంద్రబాబు తన ఆత్మకథను తప్పకుండా రాస్తారని చెప్పారు. అందులో బుద్దా వెంకన్న అనే వ్యక్తి కోసం తప్పకుండా ఒక పేజీ ఉంటుందన్నారు. చంద్రబాబు రాముడు అయితే.. ఆంజనేయుడిగా తాను విధేయుడిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. నా దేవుడి కోసం నా రక్తంతో కాళ్లు కడిగానని.. ప్రపంచంలోనే ఇలా ఎవరూ చేసి ఉండరంటూ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా లక్షలాది మంది అభిమానం సంపాదించారని అన్నారు.సుపు జెండా రెపరెపలాడాలంటే.. లోకేష్ కు బాధ్యతలు అప్పగించాలని చంద్రబాబును బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం, నారా లోకేష్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఒకే రోజు జరగాలని ఆకాంక్షించారు.అచ్చెన్నాయుడికి ప్రమోషన్ ఇచ్చి, కీలకమైన మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఎపికి రేమాల్ తుఫాన్ హెచ్చరిక..?

(మొదటి పేజీ తరువాయి)

'రేమాల్' గా నామకరణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తుఫాను ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ తీరంలో 27 అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఒడిస్సా, బంగాల్, బంగ్లాదేశ్పై తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు. మత్స్యకారులు ఎవరూ కూడా మధ్య బంగాళాఖాతంలోకి చేపల వేటకు వెళ్లరాదని సూచించారు.తుఫాను ప్రభావం ఆంధప్రదేశ్ పై ఉండదని వివరించారు. అయితే అత్యధిక ఉష్ణోగ్రతలు యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎపిలో రెండు రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులు పడే ఛాన్స్ ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. పార్వతీపురం మన్యంతో పాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అంతేగాక, అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. నేడు వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ నెల 25వ తేదీ వరకు తుఫాన్ గా మారితే ఆ తుఫానుకు రెమల్గా నామకరణం చేయనున్నారు. ఈశాన్య దిశగా కదులుతూ తూర్పు మధ్య ఖాతంలో తుఫాన్ గా వాయుగుండం మారనుంది. ఎపి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఈ నెల 25 నాటికి తీవ్ర తుఫాన్ గా మారే అవకాశం ఉంది. ఎపి, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను ఐఎండి అప్రమత్తం చేసింది. మే 26వ తేదీ సాయంత్రానికి బంగ్లాదేశ్- బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం కనిపిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. వాయుగుండంతో సముద్రం అలజడిగా మారింది. బలంగా ఈదురుగాలులు వీస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతుండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లద్దని అధికారులు సూచించారు.

# ఆఫీసర్ల ఎంపిక సరికాదు

**అమరావతి,మే 24 (ఆంధ్రపత్రిక):** యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం లేఖ రాశారు. ఐఏఎస్కు రాష్ట్ర కేడర్ ఆఫీసర్ల ఎంపిక కార్యక్రమాన్ని మోడల్ కోడ్ ఉన్నప్పుడు చేయడం సముచితం కాదని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు నియమించొద్దని యూపీఎస్సీని చంద్రబాబు కోరారు. వారి ప్రమోషన్స్ ముఖ్యమంత్రి కార్యాలయంలోని వారికే పరిమితం చేశారన్నారు. ఇప్పుడు కూడా జాబితా తయారీలో పారదర్శకత లేదని అన్నారు. ఈ అంశాన్ని పునః పరిశీలించాలని యూపీఎస్సీ చైర్మన్ను చంద్రబాబు నాయుడు కోరారు. అయితే ఏపీ సార్వత్రిక ఎన్నికలు అయిపోయిన తర్వాత వైద్య పరీక్షల కోసం చంద్రబాబు అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే. మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే.. ఆయనకు ఎదురెల్లి టీడీపీ పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు అడ్డుకున్నారు. అయితే ఆ తర్వాత అతనిపై పిన్నెల్లి, అతని అనుచరులు గొడ్డళ్లతో తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. ఆయనను చంద్రబాబు రెండు రోజుల క్రితం అమెరికా నుంచే ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందన్న ధీమాలో చంద్రబాబు ఉన్నారు. విదేశీ పర్యటనను ముగించుకొని నాలుగైదు రోజుల్లో ఏపీకి వస్తారని సమాచారం. ఆ తర్వాత ఎన్నికల ఫలితాలు, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులపై పార్టీ కేడర్తో చంద్రబాబు సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

# నా ఆరోగ్యంపై బిజెపి దుష్ప్రచారం

## అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ నవీన్ పట్నాయక్

**భువనేశ్వర్,మే 24 :** తన ఆరోగ్యంపై బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని,భారతీయ జనతా పార్టీపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మండిపడ్డారు. తాను పూర్తి ఆరోగ్యంతో ఉన్నానని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గత నెలరోజులుగా తాను ప్రచారం సాగిస్తున్నట్టు తెలిపారు. 'అబద్ధాలు చెప్పడానికైనా ఒక హద్దంటూ బీజేపీకి ఉండాలి. నేను చాలా ఆరోగ్యంగా ఉన్నాను. అది మీరు చూస్తూనే ఉన్నారు. నెలరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం సాగిస్తూనే ఉన్నానని మయూర్భంజ్లో మీడియాతో మాట్లాడుతూ నవీన్ పట్నాయక్ అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్షా ఇటీవల ఒడిశాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో 77 ఏళ్ల నవీన్ పట్నాయక్ రిటైర్ కావడం మంచిదంటూ వ్యాఖ్యానించారు. వయసు పైబడటం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పట్నాయక్ రిటైరు కావాలని, బీజేపీని గెలిచిపిస్తే ఒడియా మాట్లాడే యువ 'భూమిపుత్రుణ్ణి' ముఖ్యమంత్రిగా చేస్తామని అన్నారు. ఒడిశా రాష్ట్రాన్ని బీజేడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని, ఒడియా ప్రజల గౌరవానికి భంగం కలిగిస్తూ, ఒడిశా సంస్కృతి, ప్రతిష్టను పీకనులుముతోందని ఆరోపించారు. ఒడిశాలో ఎంతో ఖనిజ సంపద, కష్టపడి పనిచేసే యువత ఉన్నప్పటికీ కష్టపడి పనిచేసే ముఖ్యమంత్రి లేడని విమర్శించారు. ఖనిజ సంపదను లూటీ చేసేందుకు నవీన్ బాబు ఏమాత్రం వెనుకాడటం లేదన్నారు. పర్యాటకం పేరుతో ప్రఖ్యాత జగన్నాథ ఆలయం సంస్కృతి, సంప్రదను బీజేపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని, శ్రీక్షేత్రాన్ని కమర్షియల్ సెంటర్గా మార్చాలనుకుంటోందని తప్పుపట్టారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లోనూ 75కు పైగా సీట్లు గెలుచుకోనున్నామని చెప్పారు.

# అమెరికా ఆస్తులను జప్తు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తులు, విదేశీ నిల్వలను స్తంభింపజేసింది. ఉక్రెయిన్కు సాయం చేసేందుకు ఈ ఫ్రీజ్ మనీ కూడా ఇస్తున్నారు. ఇప్పుడు రష్యా కూడా ఇదే తరహాలో తన ప్రతీకారం తీర్చుకుంది. అమెరికా ఆస్తులను జప్తు చేయాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే 7 సభ్య దేశాలు రష్యా ఆస్తులలో సుమారు 300 బిలియన్ డాలర్లు ఉక్రెయిన్కు సహాయం చేయడానికి ఉపయోగించాలని నిర్ణయించాయి. యూరోపియన్ యూనియన్ కూడా స్వాధీనం చేసుకున్న ఆస్తులపై వడ్డీ నుండి ప్రతి సంవత్సరం ఉక్రెయిన్కు 2.7-3.3 బిలియన్ డాలర్ల సహాయాన్ని పంపుతుందని ఈ వారం ప్రారంభంలో ప్రకటించింది. రష్యాకు వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాలు నిరంతరం ఇటువంటి చర్యలు తీసుకుంటున్నాయి. దీనిపై పుతిన్ స్పందిస్తూ ఓ ప్రతిపాదనపై సంతకం చేశారు. ఈ ప్రతిపాదన రష్యా సరిహద్దుల్లో ఉన్న అమెరికా ఆస్తులపై రష్యా క్లెయిమ్లను అనుమతిస్తుంది. రష్యా ఆస్తులను ఎందుకు జప్తు చేస్తోంది? అమెరికాలోని రష్యన్ చర, స్థిరాస్తులను జప్తు చేయడం వల్ల కలిగే నష్టాలు.. అమెరికన్ కంపెనీలలో రష్యన్ కంపెనీల వాటాలు ఈ అమెరికన్ ఆస్తుల నుండి భర్తీ చేయబడతాయి. రష్యా మీడియా ఈ సంవత్సరం ప్రారంభంలో క్రెమ్లిన్ సుమారు 290 బిలియన్ డాలర్ల దాని కూటమి ఆస్తులను గుర్తించిందని ఆస్తుల స్తంభనలను ఆఫ్సెట్ చేయడానికి స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. రష్యా ఇప్పటికే అనేక విభిన్న పాశ్చాత్య కంపెనీల భౌతిక ఆస్తులను.. రష్యాలోని యూరోపియన్ బ్యాంకుల వద్ద ఉన్న మిలియన్ల డాలర్లను స్వాధీనం చేసుకుంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి రష్యాలో పనిచేస్తున్న వేలాది పాశ్చాత్య కంపెనీలు దేశం విడిచిపెట్టాయి.

# వి.ఐ.టి-ఏ.పి విశ్వవిద్యాలయంలో




# ఘనంగా 7వ విశ్వవిద్యాలయ వేడుకలు

**అమరావతి, మే 24 (ఆంధ్రపత్రిక) :** వి.ఐ.టి - ఏ.పి విశ్వవిద్యాలయంలో 7వ విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలను ది. 24 మే 2024 శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జస్టిస్ సి. టి. రవి కుమార్ (జడ్జ్, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా) మరియు గౌరవ అతిదిగా అమిత్ చౌదరి (డైరె క్టర్, డాటా ప్లాట్ఫార్మ్స్, మైక్రోసోఫ్ట్, బెంగళూరు ) హాజరయ్యారు. ముఖ్య అతిది జస్టిస్ సి. టి. రవి కుమార్, గౌరవ అతిది అమిత్ చౌదరి, విశ్వవిద్యాలయ చాన్సలర్ డాఎం జి. విశ్వనాథన్ చేతులమీదుగా విశ్వవిద్యాలయ వార్షిక నివేదిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జస్టిస్ సి. టి. రవి కుమార్ (జడ్జ్, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా) మాట్లాడుతూ అకాడమిక్ మరియు రీసెర్చ్ రంగాలలో బహుమతులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. న్యాయ సూత్రాలను విస్మరించకూడని, అది సమాజానికి ఎంతో ప్రమాదకరమని తెలియచేసారు. జీవితంలో అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత



స్థానాలకు చేరుకోవచ్చునని, కాబట్టి ప్రతి విద్యార్థి అంకిత భావంతో విద్యను అభ్యసించి మోహోన్నత శిఖరాలు చేరాలని సూచించారు. గౌరవ అతిది అమిత్ చౌదరి (డైరెక్టర్, డాటా ప్లాట్ఫార్మ్స్, మైక్రోసోఫ్ట్, బెంగళూరు ) మాట్లాడుతూ ఆధునిక విద్యలో డేటా ప్లాట్‌ఫారమ్‌లు మరియు సాంకేతికత యొక్క కీలక పాత్రను తెలియ చేశారు. మైక్రోసాఫ్ట్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం ఉన్నత విద్యలో చేస్తున్న కృషిని కొనియాడారు. మైక్రోసాఫ్ట్ ద్వారా అన్నివిధాలా విఐటి-ఏపీ విశ్వవిద్యాలయానికి సహకారం అందిస్తామని తెలియచేసారు. విఐటి వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ డా.. జి. విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి నాలుగు క్యాంపస్ లలో 80 వేల మంది విద్యార్థులు పైగా చదువుతున్నారని, అత్యుత్తమ విద్య విధానాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని తెలియచేసారు. భారత దేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 27 శాతం మాత్రమే ఉందని, ఇది ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. యూనివర్సిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి వారి ఉన్నతవిద్యకు సహాయం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 274 అకాడెమిక్ అవార్డులు, 12 ఎండోమెంట్ అవార్డులు, 241 అధ్యాపక అవార్డులు, 271 రీసెర్చ్ స్కాలర్స్ అవార్డులు సాధించిన విద్యార్థులు, అధ్యాపకలు మరియు సిబ్బందిని ప్రశంసించారు. అంతే కాకుండా 5 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తిచేసిన 24 మంది అధ్యాపకులు, 3 సిబ్బందిని సత్కరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా... ఎస్.వి. కోటా రెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా..జగదీష్‌చంద్ర ముదిగంటి, డిప్యూటీ డైరెక్టర్ డా.. ఖాదీర్‌పాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా
# శ్రీ గోవిందుని చక్రస్నానం
### ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**తిరుమల, మే 24 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షి క బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవా రం చక్రస్నానం వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు పల్లకీపై స్వామి వారు ఆల య నాలుగు మాడ వీధుల్లో విహరించా రు. భక్తులు అడుగడుగునా కర్పూర హార తులు సమర్పించారు. అనంతరం స్వామి వారు ఊరేగింపుగా కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ స్నపనతిరుమంజనం అనం తరం వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఆ తరువాత టీటీడీ పరిపాలనా భవనం ఎదుట గల పి.ఆర్.తోటకు వేంచేశారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారు పి.ఆర్.తోట నుండి ఊరేగింపుగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి చేరుకున్నారు. రాత్రి 8.40 గంటలకు జరిగిన ధ్వజావరోహణంతో శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఓ శాంతి, సూపరిండెంట్ మోహన్ రావు, ఇతర అధికార ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు
# సర్వం సిద్ధం



**విజయవాడ, మే 24 (ఆంధ్రపత్రిక) ;** జిల్లాలో ఈ నెల 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ 4న ఓట్ల లెక్కింపు జరపాల్సి ఉన్నందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలను అనుసరించి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాలను ఈ నెల 31వ తేదీ నాటికి సర్వం సిద్ధం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ, జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్‌వో పి.సంపత్ కుమార్‌బీ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్‌వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని.. ఈ ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. పనులను మరింత వేగవంతం చేసి ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో 100 శాతం పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని వసతులతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వెయ్యి మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని.. సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపా రు. ఫలితాల సమాచా రాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా అం దించేందుకు వీలుగా హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం, ఎల్ఈడీ టీవీల తో మీడియా కేంద్రా న్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రౌండ్ల వారీగా ఫలితాలను మీడియాకు అందజేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడిం చారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెం ట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి నిబంధనల మేరకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున నియోజకవర్గాల వారీగా మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లేం దుకు, సిబ్బంది, అధికారులకు ఒకవైపు, అభ్యర్థులు, ఏజెం ట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మరోవైపు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

**పటిష్ట భద్రత మధ్య లెక్కింపు: పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ**

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా విధానాన్ని అమలుచేస్తున్నామని.. పాస్‌లు, గుర్తింపు కార్డులు కలిగిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల ఆవరణలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో కి ఎట్టిపరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లను అనుమతించబోమన్నా రు. సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కింగ్‌కు కూడా సరైన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్‌వో కె.మాధవి, నందిగామ ఆర్‌వో ఎ.రవీంద్రరావు, విజయవాడ పశ్చిమ ఆర్‌వో ఇ.కిరణ్మయి, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ట్రాన్స్‌కో, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం

బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.



# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు




77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు దక్కింది. మైసూరుకు చెందిన ఫిల్మ్‌మేకర్ చిదానంద ఎస్ నాయక్‌ను అవార్డు వరించింది. సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో అనే ఫిల్మ్‌కు లా సినెఫ్ అవార్డు దక్కింది. పూణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియాలో టెవివిజన్ వింగ్‌లో ఆయన ఏడాది కోర్సు చేశారు. దానిలో భాగంగా తీసిన సన్‌ఫ్లవర్స్ చిత్రానికి ఆ అవార్డు దక్కింది. కన్నడ జానపదులకు చెందిన ఓ మహిళ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లా సినెఫ్ మూడవ బహుమతి కూడా భారతీయులకే దక్కింది. బన్నీవుడ్ అనే యానిమేషన్ చిత్రం తీసిన భారతీయ సంతతి మహిళ మాన్సీ మహేశ్వరిని అవార్డు వరించింది. మీరట్‌లో మహేశ్వరి జన్మించారు. ఎన్ఐఎఫ్‌టీ ఢిల్లీలో ఆమె విద్యాభ్యాసం చేశారు. యూకేలోని నేషనల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్కూల్లో కూడా ఆమె చదివారు. లా సినెఫ్ అవార్డుల్లో రెండో ప్రైజ్‌ను కొలంబియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆస్యా సెగలోవిచ్‌కు దక్కింది. ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 15000 యూరోలు గ్రాంట్ ఇస్తా రు. రెండో ప్రైజ్ విన్నర్‌కు 11,250 యూరోలు, మూడవ ప్రైజ్ విన్నర్‌కు 7500 యూరోలు దక్కుతాయి. అవార్డు దక్కిన సినిమాలను జూన్ 3వ తేదీన సినిమా దు పాంథియన్ థియేటర్‌లో స్క్రీన్ చేస్తారు. గడిచిన అయిదేళ్లలో లా సినెఫ్ అవార్డుల్లో ఇండి యాకు ఫస్ట్ ప్రైజ్ దక్కడం ఇది రెండోసారి. 2020లో ఎ ఫ్ టీ ఐ ఐ కి చెందిన అస్మితా గుహ నియో గికి అవార్డు దక్కింది. ఆమె క్యాట్ డాగ్ అనే చిత్రాన్ని తీశారు.

# చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్దంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్.

మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.



# త్వరలో అమరావతి అమరవీరుల స్మారక స్థూపం ఏర్పాటు
## అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రకటన



**అమరావతి, మే 24 (ఆంధ్రపత్రిక) :** ప్రజా రాజధాని అమరావతి ఉద్యమ స్ఫూర్తి చిహ్నంగా, రాజధాని ఉద్యమంలో అమరులైన అమరావతి అమర వీరుల పేరిట స్మారక స్థూపం నిర్మించబోతున్నట్లు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. యలమంచిలి ప్రసాద్ ( ఎన్ఆర్ఐ, చికాగో) గౌరవ అధ్యక్షులుగా అమర వీరుల స్మారక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజధాని ఉద్యమానికి బాసటగా నిలిచిన రాజకీయ పార్టీల పెద్దలు, ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్న అన్ని జెఏసిలు, రాష్ట్రంలో రాజధాని కొరకు మద్దతు ఇచ్చిన మేధావుల సూచనలు, సలహాలతో నిర్మాణ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. స్థూపానికి స్థల సేకరణ, ఆకృతి వంటి అంశాలపై అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మారక స్థూపం కార్యక్రమంలో పాలుపంచుకునే వారు తమ అభిప్రాయాలను, సలహాలను 98 49 79 21 24 వాట్సాప్ నెంబరుకు పంపాలని బాలకోటయ్య సూచించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com